# కర్నూలు | నంద్యాల వార్త

17 ఫిబ్రవరి 2023 | శుక్రవారం | పేజీలు 4


## రాష్ట్రంలో పిచ్చి తుగ్లక్ పాలన తలపిస్తుంది

- అధికారంలోకి వచ్చిన ఏడాదిలో ఆర్‌డీఎస్,గుండ్రేవుల, వేదవతి, ఎల్లెల్సీ పనులు పూర్తి చేస్తాం - కేంద్ర మాజీ మంత్రి కోట్ల



**గోనెగండ్ల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** ఏపీ రాష్ట్ర రాజధాని విషయంలో సీఎం ఒక మాట,మంత్రులు మరో మాట మాట్లాడుతూ ప్రజలను గందరగోళంకు గురి చేస్తున్నారని దీన్ని గమనిస్తు రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగుతుందని కేంద్ర మాజీ మంత్రి,టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు.గురువారం గాజులదిన్నె గ్రామ టీడీపీ నాయకుడు రామకృష్ణ సోదరుని వివాహ వేడుకలకు కోట్ల హాజరయ్యారు.ఈ సందర్భంగా గోనెగండ్ల నాయకులతో ఆయన ముచ్చటించారు.కోట్ల మాట్లాడుతూ సీఎం జగన్ అమరావతి మీద కోపంతో రెండు లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తిని నాశనం చేశాడని అన్నారు.అమరావతి విధ్వంసం,రాష్ట్రంలో మూడు రాజధానులతో భూముల విలువలు పడిపోయాయని అన్నారు.139 పరిశ్రములు, విద్యారంగ సంస్థలు పక్కరాష్ట్రలకు వెళ్లిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో 60వేల ఉద్యోగాలు కోల్పోవలసి వచ్చాందని తెలిపారు.చంద్రబాబు హాయంలో పథకాలు సంక్షేమంగా ఉంటే జగన్ హయంలో సంక్షోభంగా మారాయని అన్నారు.రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సంక్షేమ పథకాల పేరుతో లక్షల కోట్లు అప్పులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని ఆధోగతి పాలు చేశారని ఆయన అన్నారు.నాలుగేళ్లలో ఏడుసార్లు విద్యుత్ చార్జీలు,రెండు సార్లు బస్సు చార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపాడని ఆయన విమర్శించారు.నాలుగేళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదని రైతుల పై కపట ప్రేమ వలబోస్తు ప్రజలను, రైతులను మోసం చేస్తున్నాడని అన్నారు. తెలుగుదేశం చంద్రబాబు పాలన కోసం ఏపీ ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. టీడీపీ అధికారలోకి వచ్చిన ఏడాది లోపు ఆర్‌డీఎస్,గుండ్రేవులు,వేదవతి ప్రాజెక్టులను పూర్తి చేసి ఎల్లెల్సీ అండర్‌గ్రౌడ్

2లో

## మహానంది క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**మహానంది, ఫిబ్రవరి 16, ప్రభాతవార్తః** ప్రముఖ శైవ క్షేత్రమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమైనట్లు ఆలయ వేదపండితులు రవి శంకర్ అవధాని తెలిపారు. ముందుగా క్షేత్రంలోని ధ్వజ స్థంభం వద్ద ధ్వజారోహణ పూజా కార్యక్రమాలు ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి దంపతులు, నంద్యాల డీఎస్పీ మహేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాలం వాస్తుహోమం, వాస్తు పరియజ జం ఆలయం లోపల, బయల శుద్ధి అనంతరం క్షేత్రంలో పురాతనమైన పుట్ట వద్ద మృత్సంగ్రహణం, కోనేరులలో తీర్థ సంగ్రహణం, అఖండ స్థాపన, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపణ, బ్రహోత్సవ కలశస్థాపన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాలం భేరీ పూజ, ధ్వజంనకు కంకణ ధారణ, నవకలశ్తపణ, ధ్వజారోహణం వైభవంగా నిర్వహించడం జరిగింది. స్వామి అమ్మవార్లను ప్రత్యేక అలంకరణచేసి మయూర వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాత కూరగాయల ప్రసాద్, ఆలయ వేద పండితులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





## నయనానందకరం ఆదిదంపతుల పుష్ప పల్లకీసేవ..!

**శ్రీశైలంప్రాజేక్టు, ప్రబాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగక్షేత్రం శ్రీశైలం మహపుణ్యక్షేత్రం భక్త జనసందోహంతో కిక్కిరిసి పోయింది.మల్లన్న సంబరాలకు పాల్గొనేందుకు తండోప తండాలుగా తరలిచ్చారు.శ్రీస్వామిఅమ్మవార్లకు తమ మ్రొక్కులను చెల్లించి తమ పిల్లపాపాను చల్లగా దీవించమని వేడుకుంటున్నారు.అశేష జనవాహినితో శ్రీశైలం పురవీదులన్ని రద్దిని తలపించాయి.ఓంనమశివాయ మంత్రోచ్చరణలతో క్షేత్రం మారుమ్రొగుతుంది.మల్లన్న సంబారాలు కన్నులారా వీక్షించి మురిసిపోయేందుకు తమ చంటిబిడ్డలతో సహ కాలిబాటన కొండలను గుట్టలను సైతం లెక్కచేయకా వడివడిగా తరలివస్తున్నారు.అటవిమార్గంను పాదయాత్రన తరలివచ్చే భక్తులు శ్రీశైలంకు చేరువ్వయేసరికి రోడ్డుమార్గలన్ని భక్తులతో పోటేత్తుతున్నాయి.





# భక్త జనసందోహంతో.. కిక్కిరిసిన శ్రీశైలం..!

• వివరాలు 2లో





దక్షిణకాశీగా పేరుపొందిన శ్రీ దుర్గ భోగేశ్వరస్వామి భోగభాగ్యాలను ప్రసాదించి భక్తుల పాలిట వరాలిచ్చే స్వామిగా విరాజిల్లుతున్నారు. పంచమకోనేరులలో స్నామాచరిస్తే పంచపాతకాలు పటాపంచలవుతాయి. అలాగే దుర్గ భోగేశ్వరం దక్షిణకాశీగా పిలవబడుతూ ఉందని, కాశీలో తప్పా కాలభైరవుడి దర్శనం, కాలభైరవుని ఆలయం మరెక్కడా లేదని కేవలం దుర్గా భోగేశ్వరంలో ఉందని, అందువల్ల దుర్గా భోగేశ్వర క్షేత్రానికి దక్షిణకాశీగా పేరు వచ్చింది.

**గడివేముల, ప్రభాతవార్త ;**

• వివరాలు 2లో



# భోగభాగ్యాలనిచ్చే స్వామి.. భోగేశ్వరస్వామి

### మహాశివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు :

ఈనెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 17వ తేదీన గ్రామోత్సవం, వర ప్రయాణం, 18న స్వామివారి ఆలయ ప్రవేశం, నంది వాహనసేవ, 19న తెల్లవారుజామున స్వామివారి కళ్యాణం, నందివాహనోత్సవం, శ్రీవారుల తిరుమంజనం, 20న సాయంత్రం రథత్సవం, పారువేట, అనంతరం గ్రామోత్సవం కార్యక్రమాలు జరగనున్నాయి. ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ సునీల్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో భక్తుల రద్దీ దృష్ట్యా బారికేడ్లు ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూలైన్‌లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే తాగునీరు, మహిళలకు ప్రత్యేక గదులు, టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాణ్యం సీఐ వెంకటేశ్వరరావు, గడివేముల ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్యలు పటిష్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించనున్నారు.

## - దక్షిణకాశీగా భోగేశ్వరాలయం

## కారు, ఐచర్ వాహనం ఢీ

- నలుగురికి గాయాలు



**ఆలూరు రూరల్,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎ గోనెహాల్ గ్రామ సమీపంలో బుధవారం రాత్రి 10గంటలకు కారు,ఐచర్ వాహనం(లారీ) ఢీకొని నలుగురికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కోసిగి మండలం చింతకుంట గ్రామానికి చెందిన రైతులు ఐచర్ వాహనంలో మిరప పంట లోడుతో బళ్లారి వైపు వెళ్తుండగా మణేకుర్తి గ్రామ మాజీ సర్పంచ్ దేవిరెడ్డి కుమారులు ఇద్దరు కారులో ఆదోనికి వెళ్తుండగా ఎ గోనెహాల్ గ్రామ సమీపంలో ఎదురెదురుగా ఢీకొనగా కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. డ్రైవింగ్ చేస్తున్న చిన్న కుమారుడు రామ్ ప్రసన్నకుమార్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఐచర్ వాహనం కారును ఢీకొని బోల్తా పడింది. పైన కూర్చున్న రైతులు,డ్రైవర్‌కు ముగ్గురికి గాయాలయ్యాయి. వీరిని ఆదోని ఆసుపత్రికి తరలించగా కారు డ్రైవింగ్ చేస్తున్న ప్రసన్న కుమార్‌రెడ్డిని మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్‌కు తీసుకెళ్లినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## నూతన టీడీపీ కార్యాలయం ప్రారంభం..

- ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నంద్యాల టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి
- వచ్చే ఎన్నికల్లో టీడీపీ అఖండ మెజార్టీతో గెలుపొందడం ఖాయం



**గడివేముల, ఫిబ్రవరి16, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలో గురువారంనాడు టీడీపీ నూతన కార్యాలయాన్ని పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నంద్యాల పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా నూతన పార్టీ కార్యాలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డిలకు మండల నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేలుస్తూ పూలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం టీడీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఉన్నతమైన ఆశయాలతో నందమూరి తారకరామారావు టీడీపీని స్థాపించారని, ఆ ఆశయాలను నెరవేర్చేందుకు ప్రేరణ ఇచ్చే శక్తి స్థలంలా నూతన కార్యాలయం వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం పార్టీ నూతన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడారు. జగన్ ఒక్క చాన్స్ అంటూ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కాడన్నారు. ఎన్నికలకు ఇంకా కేవలం 14 నెలల సమయం ఉందని, ప్రతి కార్యకర్త వర్గ విబేధాలను పక్కన పెట్టి ఐక్యంగా ముందుకెళ్లి టీడీపీ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యకర్తలు అందరినీ కలుపుకుని ముందుకు సాగాలని, ప్రతిఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేయాలని కోరారు. ప్రతిఒక్క కార్యకర్త తామే పోటీ చేస్తున్నామని, అనుకుని వ

2లో

## పరిశోధనలతో కోత్త ఒరవడి సృష్టిస్తున్న జిల్లా పోలీసులు..

### జిల్లాలో నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు ఏర్పాటు...

**కర్నూలు క్రైమ్,ఫిబ్రవరి,16,ప్రభాతవార్త ః** రౌడీ షీటర్లు మరియు తీవ్రమైన నేరాలను ప్రత్యేకశ్రద్ధతో కోర్టులో విచారణ అతి వేగంగా జరిగేటట్టు సాక్షులన ప్రవేశపెట్టి తీవ్రమైన నేరస్తులకు శిక్షలు పడేవిధంగా బాధితులకు త్వరితగతిన న్యాయం అందజేలా ప్రణాళికను రచించిన జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎస్పీ ఎస్పీగా సిద్ధార్థ్ కౌశల్ బాధ్యతలు చేపట్టిన తర్వాత పోలీసుసిబ్బందికి ప్రత్యేకంగా సాంకేతిక పరిజ్ఞానం పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.సాంకేతికతను దర్యాప్తుతో ఉపయోగించే విధంగా పోలీసు సిబ్బందికి తర్ఫీదు ఇవ్వడంతో పోలీసు శాఖ సత్ఫలితాలు సాధిస్తుందని జిల్లా ఎస్పీ అన్నారు.మర్డర్ కేసులలో ముద్దాయిలను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి గంటల్లోనే హత్య కేసులకు సంబంధించిన ముద్దాయిల అరెస్టు చేసి బాధితులకు పోలీసులు న్యాయం చేస్తున్నారు. కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ చొరవతో పోలీసు సిబ్బందిని సాంకేతిక విభాగంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి నేరస్తులకు శిక్షలు పడే విధంగా బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా ఈ శిక్షణ కార్యక్రమాల వల్ల సత్ఫలితాలిస్తున్నాయి.ఇందులో ఎం.వెంకటరమణ పిసి 3223 కర్నూలు 4వ పట్టణ పోలీసు స్టేషన్ కర్నూలు 4వ పటట్టణ పిఎస్ కు సంబంధించిన హత్యాయత్నం కేసులో నిందితుడైన పిడి యాక్ట్ ముద్దాయి పటాన్ ఇమ్రాన్ ఖాన్‌ను కడప సెంట్రల్ జైలు నుండి తీసుకువచ్చి కానిస్టేబుల్ వెంకటరమణ కర్నూలు కోర్టులో ప్రవేశపెట్టారు.అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమక్షంలో సరైన బ్రీఫింగ్ చేసి సాక్షులను ప్రవేశపెట్టారు.మెజిస్ట్రేట్ వారు నిందితుడికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధించారు.రూ.15 వేల జరిమానా విధించారు.ఈ జరిమానా చెల్లించకపోతే అదనంగా ఒక నెల రోజుల పాటు సాధారణ జైలు శిక్ష అనుభవించాలి.జనవరి నెలకు సంబంధించి మొత్తం 7 మంది పోలీసులను వీక్లి బెస్ట్ పర్ఫార్మెన్స్‌కు ఎంపిక చేసి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ గురువారం ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.విధుల పట్ల అంకిత భావం అత్యుత్తమ పనితీరు కనబరిచిన పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు.విధి నిర్వహణలో ప్రతిభ ను గుర్తించి ప్రోత్సాహకంగా అవార్డులను అందజేస్తే విదుల్లో ఉత్సాహం పెరిగి ఇంకా నిబద్ధతతో విధులు నిర్వహిస్తారని మరింత చైతన్యవంతుల్ని చేసి ఉద్దేశ్యంతో వీక్లి బెస్ట్ ఫర్మార్మెన్స్ అవార్డులు అందజేస్తున్నామని ఇప్పటి వరకు మొత్తం 40 మంది పోలీసుల ప్రతిభను గుర్తించి బెస్ట్ అవార్డులు అందజేశామని జిల్లా ఎస్పి తెలిపారు.



## ముఖ్యమంత్రి దృష్టికి నియోజకవర్గ సమస్యలు

**మంత్రాలయం,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి మంత్రాలయం నియోజకవర్గ సమస్యలు తెలియజేసినట్లు వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు.గురువారం ఆయన ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసి నియోజకవర్గ సమస్యలను వివరించారు.ముందుగా ముఖ్యమంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆర్‌డిఎస్ కుడి కాలువ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మరి కొంతమంది లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేసేందుకు అవసరమైన భూమి కొనుగోలు అంశం,సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం,పెండింగ్ బిల్లులు మంజూరు తదితర అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తెలిపారు.సకాలంలో మీ సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.వీరివెంట ఆదోని ఎంఎల్‌ఏ సాయిప్రసాద్‌రెడ్డి,యువ నాయకులు జయమనోజ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



# భక్త జనసంధోహంతో కిక్కిరిసిన శ్రీశైలం



**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త**
ఏర్పాట్లలో దేవస్థానం ఈఒ ఎస్.లవన్న ఎప్పటికప్పుడు క్యూలైన్లలో దైవదర్శనం ఏర్పాట్లు, అటవిమార్గం, క్షేత్రంలో భక్తులకు వితరణ చేసే అన్నదానం ఏర్పాట్లు, భక్తులకు ప్రీతికరమైన లడ్డు ప్రసాదాలు, భక్తులకు అందించే వైద్య సేవలు, చలువ పందిళ్లలో భక్తుల సేదా తీరే ప్రాంతాలు తదితర వంటి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తు జిల్లా, దేవస్థానం విధుల్లో ఉన్నా అధికార యంత్రాగంను అప్రమత్తం చేస్తు ఉంటున్నారు. భక్తుల ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ద కనబరుస్తూ లోటుపాట్లు ఉన్నాచోట సరిచేస్తు పర్యవేక్షణ కొనసాగుతుంది. శ్రీశైలక్షేత్రంకు తరలివచ్చిన భక్తులను మురిపించే సాంస్కృతిక కార్యక్రమాలను తిలకింపచేసేందుకు ఏర్పాట్లు చేసారు. అష్టదశ శక్తిపీఠం జోతిర్లింగ స్వరూపుడైన బ్రమరాంబా సమేత మల్లికార్జునుడి మహాశివరాత్రి బ్రహ్మోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మహ శివరాత్రిని పురస్కరించుకోని నవాహ్నిక దీక్షతో పదుకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు ఆరవ రోజైన గురువారంనాడు శ్రీస్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిపించ బడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణ కోసం జపాలు, పారయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యవాహనాలు, రుద్రహోమం, చండీహోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం ప్రధోష కాల పూజలు, జపానుష్టానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరపించబడు తున్నాయి. ఈబ్రహ్మోత్సవాలలో రాత్రి శ్రీస్వామి అమ్మ వార్లకు పుష్పపల్లకీసేవ జరిపించబడింది. ముందుగా శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తదుపరి వివిధపు ష్పాలతో అలంకరింపబడిన పుష్పపల్లకీ మేళాతాళాలతో శ్రీస్వామిఅమ్మవార్లను తోడ్కోని వచ్చి పుష్పపల్లకీలో ఊరేగింపు చేయడం జరిగింది. కాగా ఈ విశేష సేవలో ఎర్రబంతి, పసుపు బంతి, తెల్లచేమంతి, గరుడవర్ధనం మొదలైన పలు రకాల పుష్పాలను వినియెగించడం జరిగింది. పురాణాలలో శ్రీశైల మల్లికార్జున స్వామివారు పుష్పప్రియుడని చెప్పబడింది. ఈ కారణంగానే ఆయా కైంకర్యాలన్ని శ్రీస్వామివారికి పరిపూర్ణంగా అరి ్పంపజే యాలనే భావనతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల లోనూ, దసర మహోత్సవాలలోనూ ఈ పుష్పపల్లకి సేవ నిర్వహించడం జరుగుతోంది. శ్రీశైలక్షేత్ర ప్రదాన వీధులలో గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత ్సవంలో కోలాటం, చెక్కభజన, రాజబటుల వేషాలు, జాంజ్‌పథక్, జానపద పగటి వేషాలు, గోరవనృత్యం, బుట్టబోమ్మలు, తప్పేటచిందు బీరప్పడోలు, నందికోలసేవ, ధమరుకం, చిడతలు, శంఖం, పిల్లన్నగ్రోవి తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి. ఆలయ రాజగోపురం నుంచి ప్రారంభమైన గ్రామోత్సవం, గంగధర మండపం మీదుగా నంది మండపం, బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు కొనసాగింది. రావణ వాహణంపై దర్శనమిచ్చిన శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లను భక్తులు కన్నులారా దర్శించుకోని నీరాజనాలు సమర్పించారు. గ్రామొత్సవంలో ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న, మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, అదికారులు, అర్చకస్వాములు, భక్తులు పెద్ద సంఖ్యాలో పాల్గొన్నారు.

# భోగ భాగ్యాలనిచ్చే స్వామి భోగేశ్వరస్వామి

**గడివేముల, ఫిబ్రవరి16, ప్రభాతవార్త ;** మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలో దక్షిణకాశీగా పేరుపొందిన శ్రీ దుర్గ భోగేశ్వరస్వామి భోగభాగ్యాలను ప్రసాదించి భక్తుల పాలిట వరాలిచ్చే స్వామిగా విరాజిల్లుతున్నారు. పంచమకోనేరులలో స్నామాచరిస్తే పంచపాతకాలు పటాపంచలవుతాయి. అలాగే దుర్గ భోగేశ్వరం దక్షిణకాశీగా పిలవబడుతూ ఉందని, కాశీలో తప్పా కాలభైరవుడి దర్శనం, కాలభైరవుని ఆలయం మరెక్కడా లేదని కేవలం దుర్గా భోగేశ్వరంలో ఉందని, అందువల్ల దుర్గా భోగేశ్వర క్షేత్రానికి దక్షిణకాశీగా పేరు వచ్చింది.

**- ఆలయ చరిత్ర :** కర్నూలు జిల్లాలోని సుప్రసిద్ధ దేవాలయాల్లో శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానం ఒకటి. ఈ భోగేశ్వరం క్షేత్రం నంద్యాల జిల్లా గడివేముల మండలం గడిగరేవుల గ్రామ పొలిమేరల్లో వెలిసియున్నది. పూర్వం ఈ క్షేత్రం జనమే జయమహారాజుగారి ప్రతిష్ట అని గడిగరేవుల గ్రామంలో ఉన్న శిలా శాసనాలు తెలుపుచున్నాయి. ఈ క్షేత్రం గడిగరేవుల, తిరుపాడు, కొరటమట్టి, దుర్వేశి గ్రామాలు 5 కి.మీ. దూరంలో అడవి ప్రాంతంలో వెలిసియున్నది. క్షేత్రం అతి శీఘ్రముగా మోక్షమిచ్చునది. ఇచ్చట సెలయేరు పశ్చిమంగా తూర్పుకు పారుతూ పశ్చిమ గంగ అని ప్రసిద్ధి. పుణ్యక్షేత్రాల్లో ప్రధాన పుణ్యక్షేత్రము మన భోగేశ్వరక్షేత్రం. ఇక్కడ గంగ ఎప్పుడూ పారుతూ ఉంటుంది. పవిత్ర జ్యోతిర్మయి భోగేశ్వర మహాలింగం, ఈ క్షేత్రమునకు ముఖ్య కారణము ఇక్కడ వెలిసిన పంచామృత సెలయేర్లలో స్నానమాచరిస్తే కష్టాలు, పాపాలు తొలగి ఇషార్థములు పొందవచ్చును. శ్రీ దుర్గాభోగేశ్వరస్వామి (స్పటికలింగం)కు అభిషేకం చేసిన అమ్మవార్లను దర్శించిన ఉత్తమగతులు కలుగును. సంతానము లేనివారును, వివాహాలు కాని వారును శ్రీ దుర్గాభోగేశ్వర స్వామికి అభిషేకం చేసి సత్ఫాలితాలను పొందుతున్నారు.. కోరిన కోర్కెలు ఇచ్చేవాడు గాబట్టి భోగేశ్వరుడు అని పేరు వచ్చింది. భోగాలు అనుభవిస్తూ, భక్తులు కూడా భోగాలు ప్రసాదించును కావునా భోగేశ్వరస్వామి అని పేరు. ఇక్కడ ముఖ్యంగా ఐదు కోనేర్లు ఉన్నాయి. పాల కోనేరు, పెరుగు కోనేరు, నెయ్యి కోనేరు, చక్కెర కోనేరు, తేనె కోనేరు. అనే పచామృతముల కోనేర్లు విరివిగా గలవు. ఈ ఐదు కోనేర్లలో స్నానం చేసిన స్పటికలింగమైన ఈశ్వరునికి భక్తితో అభిషేకం చేసిన వారికి ముక్తిని ప్రసాదించును. గానీ దైవప్రాశస్యము గలదు. ఈ సెలయేర్లలో స్నానమాచరించి దైవదర్శనము చేసుకున్న బ్రహ్మహత్యా పాతకములు నశించును. ఈ క్షేత్రము దర్శించిన మాత్రముననే పాపక్షయము నొంది నిర్మలంబై ప్రకాశింతురు. ఈ క్షేత్రమును ఎవరు దర్శించురో ఈ క్షేత్ర మహిమ ఎవరు విందురో, అనుదినను ఈ క్షేత్రమును నేవేరు స్మరింతునో కీర్తింతురో అట్టివారు వ్యందులు, పూజ్యులు కృతార్థులు. ముక్తి భోగులు అగుదురు. ఇక్కడ పూర్వం భోగోలు అనే గ్రామం కలదు. అందున ఈ క్షేత్రమునకు భోగేశ్వరం అనే పేరు వచ్చింది. ఈ భోగులు అనే గ్రామమునకు దగ్గరలో మామిడోనిపల్లె అనే ఒక చిన్న కుగ్రామంఉంది. ఆ గ్రామంలో ఒక పేద దంపతులకు ఒక ఆడ, ఒక మగ సంతానం కలరు. ఈ పిల్లలు చిన్న వయసులోనే ఆ దంపతులు ఆకస్మాత్తుగా మరణించారు. ఆ చిన్నారులను సంతానం లేని వేరువేరు కుటుంబాలకు చేరదీసి వారి ఆలనాపాలనా చూశారు. పెంచుకున్నారు. అనుకోని సందర్భాల్లో ఇద్దరినీ చేరదీసిన వారు ఒకచోట కలిసి వారిద్దరికే వివాహం చేయు నిశ్చయించుకున్నారు. (వారి గతం తెలియక)అదే ప్రకారం వివాహం చేశారు. వధూవరులు భార్యాభర్తలు ఉండే పడక గదిలోకి వెళ్లే ప్రయత్నంలో అదే ఇంట్లో పడుకున్న లేగ ఆవుదూడ తోకను వరుడు తొక్కెను. అప్పుడు దూడ మనుష్యభాషలో తన తల్లితో ఈవిధంగా పలికెను. అమ్మా వీడు నా తోక తొక్కినాడే అన్నది. అందులకు తల్లి ఇలా అన్నది. వీడు కామంతో కళ్లు మూసుకుని సొంత చెల్లితోనే సుకించుటకు శోభనం గదిలోకి వెళ్లుచున్నాడు అని తల్లి ఆవు పలికినంది. జరిగినదంతా నిజం అని తెలుసుకున్న వారిద్దరు మనం నిజంగా అన్నా చెల్లెలమే అని నిర్ధారించుకుని తల్లి ఆవు వద్దకు వెళ్లి మా పాపానికి ప్రాయశ్చిత్తం ఏమని వేడుకొనగా మీరు వెంటనే విబాండ మహర్షి కుమారుడు ఋష్యశృంగ మహర్షి వద్దకు వెళ్లి శరణు వేడమని తల్లి ఆవు పలికింది. ఋష్యశృంగ మహర్షి ఆశ్రమానికి వెళ్లి ఋషిని వేడుకొని విషయం అంతా విన్నవించగా ఆ ఋషి వారికి మీరు తలంబ్రాల వస్త్రాలు (పసుపుపచ్చ కలిగినవి) బ్రహ్మముడితో అన్ని క్షేత్ర సెలయేరులలో స్నానం చేయండి. ఎక్కడ మీ పసుపు వర్ణం వస్త్రాలు తెల్లబడి బ్రహ్మముడి విడిపోవునో అప్పుడు మీ పాపం పరిహారం అగునని ఋషి చెప్పెను. వెంటనే ఆ వధూవరులు ప్రదక్షిణ రూపంలో అక్కడి నుంచి వెళ్లారు. (ఇది అంతయూ ఒక గొర్లకాపరి గమనిస్తూ ఉన్నాడు) ఆ వధూవరులు అన్ని క్షేత్రాలు తిరిగి తిరిగి పండు ముసలి వాల్లు అయ్యిరి. చిట్టచివరి మజిలీగా శ్రీ దుర్గాభోగేశ్వరస్వామి దేవస్థానం దర్శించి ఇక్కడ గల పంచామృత సరస్సులలో స్నానం చేశారు. ఈ పవిత్రక్షేత్రంలో స్నానం చేసినంతనే వారి పసుపు వర్ణం పోయి తెల్లవస్త్రాలుగా మారి బ్రహ్మముడి విడిపోయింది. వధూవరులు ఈ క్షేత్రం నుంచి వెళ్తూ వెళ్తూ దుర్వేశి అనే గ్రామంలో శిలలుగా మారి భక్తులకు ఆదర్శంగా నిలిచారు.

# నూతన టీడీపీ కార్యాలయం ప్రారంభం

**తరువాయి..** రాష్ట్రం ప్రజలు ఎన్నికలు ఎప్పుడొస్తాయో ఎప్పుడు సైకిల్ గుర్తుకు ఓటు వేద్దామా, మళ్లీ చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చూడాలని ఆతురతగా ఉన్నారన్నారు. ముందస్తు ఎన్నికలు వచ్చే సంకేతాలు కూడా ఉన్నాయన్నారు. యువగళం పాదయాత్రలో లోకేష్‌ను ప్రతిరోజూ ఏదో విధంగా అడ్డుకుంటున్నారన్నారు. నిజమైన కార్యకర్తలు టీడీపీలోనే ఉన్నారని, పార్టీ గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పని చేస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి గెలవడానికి కోడి కత్తి డ్రామా ఉపయోగించారని, బాబాయ్ వివేకానందరెడ్డి హత్యను నారావారి రక్త చరిత్ర అని చెప్పి ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చారని, టీడీపీ పార్టీ ఆదేశాల మేరకు జగనాసుర రక్త చరిత్ర అని బుక్‌లెట్ తయారు చేస్తున్నామన్నారు. అధికారం కోసం కుటుంబ సభ్యులను చంపడం జగననమోహన్‌రెడ్డి అరాచకాలు అఘాయిత్యాలు ప్రజలందరూ మీడియా ద్వారా చూస్తున్నారన్నారు. టీడీపీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షుడు గౌరు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయకులు వారి అక్రమ ఆదాయాన్ని టీడీపీ నాయకులు అడ్డుకుంటారనే నెపంతో కార్యకర్తలు, నాయకులపై అక్రమ కేసులు పెట్టించి పోలీసుస్టేషన్‌ల చుట్టూ తిరిగేలా చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి భూకబ్జాలు, పంచాయతీలు చేస్తున్నారని, తన వరకు వచ్చే సరికి నేను ఏ పంచాయతీ చేయలేదని, సత్యహరిశ్చంద్రుడిలా మాట్లాడుతున్నారని చెప్పారు. కర్నూలులో ఎవరిని అడిగినా ఎమ్మెల్యే చేసే అరాచకత్వం గురించి తెలియజేస్తారన్నారు. ఉద్యోగస్తులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని, నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. 6500 పోలీసు జాబులు విడుదల చేస్తే దాదాపు 8 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేయడం జరిగిందని, ఎంతమంది నిరుద్యోగులు ఉన్నారో తెలుస్తుందన్నారు. మోటార్‌సైకిళ్లు, రోడ్డు మీదకి వస్తే ఏదో ఒక నెపంతో జరిమానాలు విధిస్తున్నారని, కానిస్టేబుల్‌కి 50 చలాన్లు టార్గెట్ ఇచ్చి వాటిని పూర్తి చేస్తే డ్యూటీ చేయాల్సిన అవసరం లేకుండా ప్రజల నుంచి వారి నెల జీతాలు చలాన్ల రూపంలో వసూలు చేస్తున్నారన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపుతారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల మద్దతుతో టీడీపీ పార్టీ అఖండ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకుడు సీతారామిరెడ్డి, ఆజీ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాసరెడ్డి, పంట రామచంద్రారెడ్డి, రఫిక్, సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్‌బత్తుల సుభద్రమ్మ, రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్డు లక్ష్మిదేవి, వడ్డు ప్రశాంతి, ఈశ్వర్‌రెడ్డి, కత్తి శివారెడ్డి, చిందుకూరు సర్పంచ్ అనసూయమ్మ, దుర్వేసి కృష్ణయాదవ్, శ్రీనివాసయాదవ్, దుర్గా భోగేశ్వర ఆలయ మాజీ చైర్మన్ శ్రీనివాసులు, దామోదరం నాగేషులు, పంట దిలీప్‌కుమార్, గంజర్ల గంగాధర్‌రెడ్డి, నారాయణరెడ్డి, బీవీఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామిరెడ్డి తాత తిరుణాల ఉత్సవాలు

**- తాత సన్నిధిలో కోట్ల పూజలు**



**కోడుమూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ః** కోడుమూరు మండలం అనుగొండ గ్రామంలో శ్రీ రామిరెడ్డి తాత తిరుణాల ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో జాతీయ టీడీపీ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాత సన్నిధిలో కోట్ల ప్రత్యేక పూజలు గావించారు. గ్రామంలో జరిగే తిరుణాల ఉత్సవాలకు వచ్చిన కోట్లకు గ్రామ టీడీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలుకుతూ అడుగడుగునా పూల వర్షం కురిపించారు. ఉత్సవాలను తిలకించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈయన వెంట టీడీపీ నాయకులు అనంతపద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించండి

**వెలుగోడు, నవంబర్ 16, ప్రభాతవార్త:** పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోతుల నాగరాజు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామదాసు, సిఐటియు మండల అధ్యక్షులు వాదం నాగమోహన్ కోరారు. గరువారం మండల కేంద్రంలోని యయం.పి.డి.ఓ. కార్యాలయం, ఉపాధి, వెలుగు, సచివాలయాలు, మోడల్ స్కూల్, కస్తూర్బా స్కూలు, గుంతకందాల గ్రామంలోని సచివాలయాలు, అబ్దుల్లాపురంలో పోతుల నాగరాజును గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, కిషోర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ భాధ్యతలు చేపట్టిన లక్ష్మన్న

**పత్తికొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** పత్తికొండ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా మొలగవల్లి కొట్టాల పిహెచ్ లక్ష్మన్న గురువారం భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ పిహెచ్ లక్ష్మన్నకు పోలీసులు, న్యాయవాదులు బొకేలతో స్వాగతం పలికారు. మారుమూల గ్రామమైన మొలగవల్లి కొట్టాల నుండి చదువుకుని నేడు పత్తికొండ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా ఎదగడంతో మిత్రులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# అప్పర్‌భద్ర కడితే రాయలసీమకు మరణ శాసనమే

**- రెండు రాష్ట్రాల సి.యం.లు మేల్కోనాలి : బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి**

**- తీగల వంతెనపై కేంద్రం పునరాలోచనలో పడేలా తెచ్చాం**



**నందికొట్కూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** కర్నాటకలో అప్పర్ భద్ర కడితే రాయలసీమకు మరణ శాసనంగా మారుతుందని రాయసీమ స్టీరింగ్ చైర్మన్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెలే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నందికొట్కూర పట్టణంలోని తన నివాసంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడతు ఇప్పటికే కర్ణాటకలోని జలచౌర్యం వల్ల రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు అంతంత మాత్రమే సాగునీరు వస్తుందని, ఇక అప్పర్ భద్ర ప్రాజెక్టు పూర్తి అయితే ఆ నీరు కూడ లభించదని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రాయలసీమలో రైతులు వర్షాధారంగా పంటలు పండించడం లేదా పంట పొలాల్లో బోర్లు వేసుకొని పంటలు పండించుకోవాల్సిన దుస్థితి నెలకొంటుందని ఆయన వివరించారు. భద్ర పూర్తి అయితే రాయలసీమ కాస్త బోర్ల సీమగా మారిపోతందన్నారు. రాలసీమకు మరణశాసనం కానున్న కర్ణాటకలోని అప్పర్‌భద్ర ప్రాజెకున నిలుపుదల చేయాలని కోరుతూ తాము చేస్తున్న పోరాటానికి రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు. సంగమేశ్వరం, సిద్దేశ్వరం వద్ద కేంద్రం తలపెట్టిన తీగల వంతెన వలన వచ్చే నష్టాలను వివరిస్తు బ్రిడ్జి కం బ్యారేజి కావాలని రైతులతో పెద్దఎత్తన ఆంధోళన చేపట్టి కేంద్రం పునరాలోచన చేసే దిశగా తెచ్చామన్నారు. ఇంతలోనే కేంద్ర ప్రభుత్వం అప్పర్‌భద్ర ప్రాజెక్టు కట్టేందుకు రూ.5300 కోట్లు నిధులు ఇస్తూ జాతీయ హోదా కల్పించిందని ఒకటవ ఫేష్. 19.5 టి.యం.సి.లు, రెండవ ఫేస్. 29.5 టి.ం.సి.లు వాడుకునేందుకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. నికరజలాలపై మనకు హక్కు ఉందని దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏమి మాట్లాడడంలేదని, కేవలం తన చేతికి అంటిన మరకలను తుడుచుకునేందుకు అవస్థలు పడుతున్నాడని, సీమ అధోగతి పాలవుతున్న ఆయనలో చలనం లేదని, పాలన చేతకాక సలహాదారులపై ఆధారపడుతు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఉద్యోగస్తులకు వేతనాలు లేవు, మరో వైపు నిరుద్యోగ సమస్య, మూడు రాజధానులు అంటు తన మంత్రులచే మాట్లాడిస్తూ ప్రజలను అయోమయంలోకి నెడుతున్నారని ఆయన విమర్శించారు. నీటి కరువు రాకూడదనే అనాడు ఎమ్మెల్యేగా ఎస్.ఎస్.ట్యాంకులు ఏర్పాటు చేశానని దీంతో నేటికి ఈ ప్రాంతంలో నీటి ఎద్దడి లేదని, అప్పర్ భద్ర కడితే చుక్కనీరు కూడ సీమలో దొరకదని, బోర్లు వేసుకోవాలన్నా నీరు పడే పరిస్థితి ఉండదన్నారు. సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ కడితే విధ్యుత్ జనరేట్ కూడ పుష్కలంగా ఉంటుందని, అప్పర్ భద్ర వద్దని త్వరలోనే రాయలసీమ వాసుల నుండి సంతకాల సేకరణ చేపట్టి డిల్లీ వరకు తీసుకెళతామని, ఇది రెండు రాష్ట్రాలకు జరిగే నష్టమని కేంద్రం ఇద్దరు ముఖ్యమంత్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే అప్పర్‌భద్ర ప్రకటించిందని దీనిపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు మౌనం వీడాలని బైరెడ్డి అన్నారు. అప్పర్ భద్ర నిర్మాణంపై సీమ పాలకులు మేల్కోనాలనే అందరికి రాయలసీమ కమిటీ ఆధ్వర్యంలో పార్లమెంటు సభ్యులకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పార్టీలకు అతీతంగా సీమ నాయకులు కలిసి రావాలని ఈ నెల 25న సేవ్ రాయలసీమ అంటు రాజోలిబండ నుండి పాయాత్ర చేపట్టి 28న ఆదోని ప్రజా ప్రదర్శన సభ నిర్వహించడం జరుగుతుందని, పెద్ద ఎత్తున సీమ నాయకులు, ప్రజలు తరలిరావాలని ఆయన తెలిపారు.

# బోరబండ ఆలయాలను పరిశీలించిన డిఎస్పీ

**తుగ్గలి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మీటే తాండ గ్రామ పంచాయతీలోని బోరబండలోని తిమ్మగురుడు పక్కీరప్ప స్వాముల ఆలయాలను పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసులు జొన్నగిరి, తుగ్గలి ఎస్ఐలు రామాంజనేయులు, మల్లికార్జునలతో కలిసి గురువారం పరిశీలించారు. ఆలయాల వద్ద పటిష్ట బందోబస్తు చర్యలపై డిఎస్పీ ఎస్ఐలకు పలుసూచనలు చేశారు. అలాగే ఆలయాల నిర్వాహకులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. శివరాత్రి పర్వదినాన తిమ్మ గురుడు పక్కీరప్ప స్వాముల తిరునాల మహోత్సవాన్ని వీక్షించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూడాలని ఆయన సూచించారు.

# కోలాహలంగా శ్రీసాయిరాం విద్యాసంస్థ సెలబ్రేషన్స్



**నందికొట్కూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** పట్టణంలోని అల్వాల పంక్షన్ హాలులో శ్రీసాయిరాం విద్యాసంస్థల సెలబ్రేషన్స్ కోలాహలంగా జరిగాయి. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కిషోర్, విద్యాసంస్థల చైర్మన్ పి.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతు విద్యార్థులు చదవుతో పాటు మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని నిత్యం చదువుతోనే ఉండకుండా ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటు మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందన్నారు. సెలబ్రేషన్స్ సంధర్భంగా విద్యార్థులు చేసిన కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం కళాశాలల కరస్పాండెంట్ శ్రీమతి పి.పద్మావతి విద్యార్తులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకబృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు ఎమ్మెల్యే సతీమణి నాగినిరెడ్డి హాజరు

**నంద్యాల రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి సతీమణి నాగిని రవిసింగారెడ్డి గురువారం పలు శుభకార్యాలకు హాజరయ్యారు. నంద్యాల నియోజకవర్గంలోని సాంబవరం గ్రామంలోని వైఎస్సార్సీపీ నాయకులు శ్రీను గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని పలు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పై అవగాహన

**బనగానపల్లె, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులకు మండలంలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివశంకరుడు సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించారు. గురువారం డాక్టర్ శివశంకరుడు హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించి ఆరోగ్య సలహాలు, పరిసరాల పరిశు భ్రత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌వో నల్లగట్ల వెంకటేశ్వర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎం నాగలక్ష్మి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**కోడుమూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ః** మండల కేంద్రమైన గూడూరులో శుక్రవారం మదర్‌థెరిస్సా ఐ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వహిస్తున్నట్లు కంటి వైద్య నిపుణులు ఆదిమూలపు సతీష్ తెలిపారు. వైద్య శిబిరంలో కంటికి సంబందించిన వైద్య పరీక్షల్లో కళ్ల మంటలు, మబ్బులు, మసకలు, కంటిలో నీరు కారడం, దూరదృష్టి, మరియు చత్వారం, తలనొప్పికి సంబందించిన వాటికి పరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ పరీక్షల్లో రోగులకు అవసరమైన వాటికి మందులు, కళ్ల శుక్లాలకు ఉచిత ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ ద్వార కంటి ఆపరేషన్లు కూడా చేయిస్తామనాన్నరు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రాష్ట్రంలో పిచ్చి తుగ్లక్ పాలన తలపిస్తుంది

**తరువాయి..** పైపులైన్ ఏర్పాటు చేసి తమ నిజాయితిని, రైతులపై టీడీపీకి ఉన్న ప్రేమను నిరుపించు కుంటామని అన్నారు. మాజీ ఎంపీపీ గాజులదిన్నె హనుమంతు, జిల్లా టీడీపీ కార్యదర్శి ప్రభాకర్‌నాయుడు, జిల్లా తెలుగుయువత మాజీ ఉపాద్యక్షులు రామకృష్ణ, పరమేశ్వరరెడ్డి, సుధాకర్‌శెట్టి, ఆదెన్న, మాజీ సర్పంచ్ సంజన్న, యాకోబ్, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రంగస్వామి, తెలుగు యువత నాయకుడు శ్రీనివాసులనాయుడు, దరగల మాబు, యూనుష్, చెన్నల రాయుడు, మల్లికార్జున, కౌలుట్లయ్యనాయుడు ,పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మొలగవల్లి గ్రామానికి చెందిన బంగారు అపరాది(57)అనే వ్యక్తి గురువారం గుండెపోటుతో మృతిచెందాడు. కర్నూలు నుండి బస్‌లో వస్తుండగా కరివేముల గ్రామ సమీపంలో గుండెనొప్పి రావడంతో కుప్పకూలిపోయాడు. 108సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు పరీక్షించి మరణించినట్లు ధృవీకరించారు.

# గోడపత్రికలు, క్యాలెండర్లు విడుదల

**దేవనకొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** కరివేముల గ్రామంలో ఉరుసు సందర్భంగా నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గోడపత్రికలు, క్యాలెండర్లు విడుదల చేశారు. నాయీబ్రాహ్మణ ఐక్యతయే ప్రధాన ధ్యేయంగా ఈ కార్యక్రమం కొనసాగింది. కుల వివక్షతకు తావు లేకుండ అన్ని కార్యక్రమాలు మంగళకరముగా జరుగుటకు తోడ్పడే నాయీబ్రాహ్మణుల సహోదరుల అభివృద్ధి కొనసాగాలని మండల నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఎం పుల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కరివేముల నాయీ బ్రాహ్మణ సోదరులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతుభరోసా కేంద్రాలు తనిఖీ

**దేవనకొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రైతుభరోసా కేంద్రాలను గురువారం వ్యవసాయ శాఖ ఏడిఎ విజయమోహన్ కుమార్ తనిఖీ చేశారు. రబీసీజన్‌లో పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతు ఈకెవైసి తప్పనిసరిగా నాలుగైదు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రతి ఆర్‌బికె సిబ్బంది ప్రతిరోజు డిజిటల్ కిశోక్ తెరచాలని, సిఎం యాప్‌లో వేరుశనగ, పప్పుశనగ ధరలను ప్రతిరోజు అప్‌డేట్ చేయాలని సూచించారు. పిఎం కిసాన్, ఈకెవైసి పెండింగ్ ఉన్న రైతులు ఈకెవైసి చేయించుకోవాలని తెలిపారు. ఖరీఫ్ 2023కు అవసరమైన విత్తనాలు మరియు ఎరువులు ఎంత అవసరం అవుతాయో వివరాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు, ఏఈఓ జయరాం, విఏఎలు మల్లికార్జున, అబ్దుల్, రంగాచారి, రైతులు పాల్గొన్నారు.

# రబి పంటకు సంబంధించి ఈకెవైసిని పూర్తి చేయండి

**- ఏడిఎ సునీత, ఏఓ ఆనంద్**

**చిప్పగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** రబీ సీజన్ పంటలకు సంబంధించి ఈక్రాప్ బుకింగ్ నమోదు చేసుకున్న రైతులతో ఈకెవైసిని తొందరగా పూర్తి చేయాలని రైతుభరోసా కేంద్రాల అసిస్టెంట్లను ఏడిఎ సునీత, ఏఓ ఆనంద్‌లు ఆదేశించారు. గురువారం మండల వ్యవసాయ కార్యాలయంలో ఏడిఎ సునీత, ఏఓ ఆనంద్ ఆధ్వ ర్యంలో రైతుభరోసా కేంద్రాల అగ్రికల్చర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రబీ పంటలకు గాను 1700రైతులు 9వేల ఎకరాలు ఈక్రాప్, ఈకెవైసి చేయించుకోలేదన్నారు. వీరంతా కూడా ఎందుకు చేయించుకోలేదు..వారికి సమాచారం ఇచ్చి చేయించుకునేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ఏదైన పరిహారం ఇచ్చే సమయంలో రైతులతో సమస్య ఏర్పడకుండ చూసుకోవాలన్నారు. ఏఈఓ రమాదేవి, ఆర్‌బికె సిబ్బంది రంగస్వామి, ప్రతాప్, రాకేష్, వంశీ, సునీత, జ్యోతిర్మయి, మనోహర్, భాషలు పాల్గొన్నారు.

# స్పెషల్ ఆఫీసర్ సుడిగాలి పర్యటన

**మద్దికెర, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మద్దికెర మండలంలో స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణరెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. గురువారం టిఎస్‌డబ్ల్యుఎస్ అండ్ డిఎల్‌డిఓ ఆదోని, కర్నూలుకు చెందిన ఈయన బురుజుల, మద్దికెర 1,2, అగ్రహారం, సెక్రటేరియేట్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో సేవలు, అంగన్‌వాడి సెంటర్లు, ఆయుష్మాన్ కార్డులు, తదితర అంశాలపై ఎస్‌డిజి సర్వేను వాలంటరీలు, సెక్రటేరియట్ సిబ్బంది హాజరై ఆయన ఆరా తీశారు. వాలంటరీలు, సెక్రటేరియట్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహమూర్తి, పంచాయతీ సెక్రటరీ శ్రీహరి, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

# వైసిపి అభిమాని గుండెపోటుతో మృతి

**మద్దికెర, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బురుజుల గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు జయభరత్‌రెడ్డి తమ్ముడు రాఘవరెడ్డి గురువారం మధ్యాహ్నం అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతిచెందాడు. ఆయన మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయు. వైసిపి శ్రేణులు దిగ్భ్రాంతికి గురయ్యారు. పార్టీకి తీరనిలోటని వైసిపి నాయకులు అన్నారు. జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి, ఇరిగేషన్ డైరెక్టర్ ఆర్‌విఎల్, మద్దికెర సర్పంచ్ బండారు సుహాసిని, బండారు ఆంజనేయులు, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ‘ఎమ్మెల్సీగా పోతుల నాగరాజుకు అవకాశం ఇవ్వండి ..’

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని సీనియర్ జర్నలిస్ట్ మద్దయ్యయాదవ్, యుటిఎఫ్ అధ్యక్షులు ఎం.సుంకన్న విజ్ఞప్తి చేశారు. గురువారం మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని కసూ ఇరిబాగాంధీ విద్యాలయంలో పోతుల నాగరాజుకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలల్లో సైతం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణయ్య, జయరాముడుయాదవ్, మొలక హుసేని, బెలుంశేఖర్, చిన్నసుబ్బారెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు నిబంధనలు పాటించాలి

**మాధవరం(మంత్రాలయం), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**
రోడ్డుపై ప్రయాణించే వాహనదారులందరూ తప్పకుండా నిబంధనలు పాటించాలని సిఐ కుంచాల శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల పరిధిలోని మాధవరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి వాహనాన్ని నిలిపి డ్రైవర్లకు లైసెన్ ్స ఉందా, అసాంఘిక కార్యక్రమాలైన మద్యం, గుట్కా, బియ్యం తదితర సరుకులు సరఫరా చేస్తున్నారా అంటూ డ్రైవర్లతో వివరాలు సేకరించారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహించే అధికారులు నిర్ల క్ష్యం వహించకుండా విధులు నిర్వహించాలని కోరారు.

# 10లీటర్ల నాటుసారా స్వాధీనం

**తుగ్గలి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** 10లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్టు చేసినట్లు తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. గురువారం మండల పరిధిలోని పెండెకల్ గ్రామానికి వెలుపల ఉన్న కాశీం స్వామి దర్గా సమీపంలో ఆ గ్రామానికి చెందిన బోయ మూగి కాశి వెంకటరమణ 10లీటర్ల నాటుసారా క్యాన్‌తో వెళ్తున్నట్లు ఖచ్చితమైన సమాచారం మేరకు ఎస్ఐ మల్లికార్జున తన సిబ్బందితో దాడి నిర్వహించారు. ఈ దాడిలో పెండెకల్ బోయ మూగి కాశీ వెంకటరమణ పట్టుబడగా అతని వద్ద నుండి 10లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని అతనిని స్టేషన్‌కి తరలించి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# ‘20న తహశీల్దార్ కార్యాలయాల ముందు ధర్నా’

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మహిళల భద్రత, హక్కులపై ప్రత్యేక చర్యలు చేపట్టాలంటూ ఎపి ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో ఈనెల 20న మండలకేంద్రమైన కొలిమిగుండ్ల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు మండల కమిటీ అధ్యక్షులు బెలుంశింగవరం క్రిష్ణయ్యమాదిగ పెర్కొన్నారు. ఈమేరకు గురువారం మండలంలోని బెలుంశింగవరం గ్రామంలో ఎమ్మార్పీస్ మహిళా కార్యకర్తలు ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఎపి ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షులు దండువీరయ్య మాదిగ ఆదేశాల మేరకు ఈ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు రమణమ్మ, కమ్మక్క, సాములమ్మ, ఆదిలక్ష్మీ, గంగూలి తదితరులు పాల్గొన్నారు.

# రోజుకో మాట మాట్లాడుతూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్న మంత్రులు

**నంద్యాల రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాజధానిపై రోజుకో మాట్లాడుతూ ప్రజలను వైకాపా ప్రభుత్వం, మంత్రులు అయోమయానికి గురి చేస్తున్నారని ఆవాజ్ కమిటీ కన్వీనర్ మస్తాన్‌వలి ఆరోపించారు. వైకాపా ప్రభుత్వం మాటలకు, చేతలకు పొంతన లేని విధానాలను అవలంభిస్తూ ప్రజలను, నిరుద్యోగులను, కార్మికులను, ఉద్యోగులను మోసం చేస్తుందన్నారు. పెన్షనర్లు, ఉద్యోగ, ఉపాధ్యాయులకు 15వ తేది వచ్చినా ఇంతవరకు పెన్షన్లు, జీతాలు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ఆర్థిక మంత్రి విశాఖే రాజధానిగా ఉంటుందని బెంగుళూరులో జరిగిన పారిశ్రామికవేత్తల సమావేశంలో ప్రకటించారని అలాగే కర్నూలులో కేవలం హైకోర్టు బెంచ్‌ను మాత్రమే ఏర్పాటు చేస్తామని చెప్పడం వల్ల ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి అమరావతే రాజధానిగా ఉంటుందని ప్రకటించాలని, 1వ తేదినే పెన్షనర్లు, ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షన్లు, జీతాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## సిపిఎస్ రద్దుపైన ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలి

**–ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు సాయిశ్రీనివాస్**

**నందికొట్కూరు,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** సిపిఎస్ రద్దుపైన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు సాయిశ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణ మరియు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలను ఆయన సంధర్శించి ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిపిఎస్ వారం రోజుల్లో రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఉద్యోగ సంఘాలతో ఇప్పటికి నాలుగు సార్లు సమావేశాలు ఏర్పాటు చేసి సిపిఎస్ రద్దు చేయలేదు, ఓపిఎస్ పునరుద్దరించలేదు కాని జిపిఎస్ అంటు కాలయాపన చేస్తున్నారని కనుక ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి ప్రత్యామ్నాయం లేకుండా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్సన్ పునరుద్దరించి సి.యం.మాటనిలపుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా 2003 డిఎస్సీ ఉపాధ్యాయుల నోటిఫికేషన్ నాటికి పాత పెన్సన్ అమలులో ఉన్నందున వారికి పాత పెన్సన్ అమలు చేస్తు ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. సిపిఎస్ రద్దు అంటూ ఎన్ని కమిటీలు, ఎన్ని సమావేశాలు వేసి జిపిఎస్ అమలు చేయాలని ప్రయత్నిస్తే ఉద్యమానికి సిద్దం అవుతామని ఆయన తెలిపారు. జార్కండ్, పంజాబ్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు ఎలాంటి హామీ ఇవ్వక పోయిన సిపిఎస్ రద్దు చేశాయని కాని హామీ ఇచ్చిన సి.యం.జగన్‌మోహన్‌రెడ్డి సిపిఎస్ రద్దు చేయకుండా 95శాతం హామీలు నెరవేర్చాం అనడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ మురళీధర్, నందికొట్కూరు మండల భాధ్యులు నారాయణస్వామి, ప్రసాద్‌రావు, సీనియర్ నాయకులు పవిత్రన్, నాగరత్నం, యూటియఫ్ మండల నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు..

## పిఎం కిసాన్‌కు ఈకెవైసి తప్పనిసరి - ఏడిఎ గిరీష్

**ఆదోని రూరల్,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం నుంచి పిఎం కిసాన్ పొందాలంటే ఈకెవైసి తప్పనిసరి అని ఏడిఎ గిరీష్ అన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం నుంచి పట్టాదారు పాసుపుస్తకం కలిగిన రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రతి ఏడాది మూడువిడతలుగా రూ.2వేలు చొప్పున మొత్తం ఏడాదికి రూ.6వేలు పిఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు అందచేస్తుందనన్నారు. పిఎం కిసాన్ లబ్దిపొందాలంటే ప్రతి రైతు రైతులు ఈకెవైసి చేసుకోవాలన్నారు. ఈకెవైసి సిఎస్‌సి(కామన్ సర్వీస్ సెంటర్)లో లేక ఆన్‌లైన్‌లో ఓటిపి ద్వారా కూడా చేసుకోవచ్చని అన్నారు. ఆదోని డివిజన్ పరిధిలోని ఆదోనిలో 87శాతం,కౌతాళం 95శాతం,కోసిగి 73శాతం,పెద్ద కడుబూరు 83శాతం రైతులు ఈకెవైసి పూర్తి చేసుకున్నారని ఈకెవైసికి గడువు మార్చి 31వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకెవైసి చేసుకోకపోతే ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు అందవని తెలిపారు.

## బిణిగేరిలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

**ఆస్పరి,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండ సమీపంలో శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీ పంచలింగేశ్వర స్వామి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 19న ఆదివారం రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాసనాయన,రమాదేవిల ఆద్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు ఓబులేష,సుధాకర్,రామాంజనేయులు,శేఖర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనే వారు ఈ నెల 18వ తేదీలోపు రూ.600లు ఎంట్రీఫీజులు చెల్లించి తమ జట్ల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కబడ్డీ పోటీలు 19న ఉదయం ఆదివారం ప్రారంభమవనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.12,016లు,రెండో బహుమతి రూ.8,016లు,మూడో బహుమతి రూ.5,016లు,నాల్గో బహుమతి రూ.3,016లు అందచేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు సహకరించిన దాతలు సర్పంచ్ వెంకటేష్ రూ. 15,016,దబ్బల నరసన్న రూ.8,016,లక్ష్మీనారాయణ రూ.7,016లు,ఎంపిటిసి సోమన్న రూ.5,016లు,అర్బన్ నరసప్ప రూ.5,016,రాజశేఖర్ రూ.3,016లు అందచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకు 9381986846,9133082617ను సంప్రదించాలన్నారు.

## సిసిరోడ్డు పనులు ప్రారంభం

**తుగ్గలి,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంపురం గ్రామ పంచాయతీలోని కొట్టాల గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణ పనులు ఆ గ్రామ సర్పంచ్ కమల్ భాష ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కమల్‌భాష మాట్లాడుతూ స్థానిక సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తోందని అన్నారు. గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుర్తించిన పనులను పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవమ్మ సహకారంతో తమ గ్రామ పంచాయతీలోని రాంపురం కొట్టాల గ్రామంలో రూ.6లక్షల వ్యయంతో నూతన సిసిరోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. దీంతో ఎమ్మెల్యేకు తమ గ్రామ పంచాయతీ ప్రజలు రుణపడి ఉంటామన్నారు. జగనన్న ప్రభుత్వం గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పుష్పావతి,వైసిపి నాయకులు ఓబులేసు,గంగాధర్,గోవిందరాజులు,బద్రి, రామాంజనేయులు, సయ్యద్ హుస్సేన్ భాష,కరీం మున్నాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎస్‌డిజి సర్వేను వేగవంతం చేయండి : ఎంపిడిఓ దాసనాయక్

**హొళగుంద,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** ఎస్‌డిజి సర్వేను వేగవంతం చేయాలని ఎంపిడిఓ దాసనాయక్ అన్నారు. గురువారం హొళగుందలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ ఆద్వర్యంలో ఎస్‌డిజి సర్వేను వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు,అంగన్‌వాడి టీచర్లు, ఆశావర్కర్ల,వాలంటరీల కలిసి ఇంటింటికి తిరిగి ఎస్‌డిజి సర్వే చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారులు,ఎంపిడిఓ దాసునాయక్ ఆదేశాల మేరకు ఎస్‌డిజి సర్వే రాజనగర్ కాలనీ,ఈబిసి,4వ వార్డు,బిసి కాలనీ తదితర వార్డుల్లో చేపట్టామన్నారు. ఈ సర్వే ద్వారా 0-5సం॥ల పిల్లలు మరియు 6-19సం॥ల మహిళలను సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఎస్‌డిజి సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని వెల్ఫేర్ అసిస్టెంట్లు,మహిళా పోలీసులు,ఆశావర్కర్లు,అంగన్‌వాడి టీచర్లు,వాలంటరీలకు సూచించారు. లేనియడల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ మహేంద్ర,ఆశా వర్కర్ బీబీ ఫాతిమా,వాలంటరీలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీమణి చేతుల మీదుగా 5వేల నోట్ పుస్తకాలు పంపిణీ



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తమను శిల్పా మహిళా సహకార్ డైరెక్టర్ నాగిని రవిసింగారెడ్డిని కలవడానికి వచ్చే అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అధికారులు పూలమాలలకు బదులుగా పేద పిల్లలకు ఉపయోగపడే పుస్తకాలు తీసుకురావాలని ఆమె ఇచ్చిన పిలుపుమేరకు అభిమానులు, అధికారులు పుస్తకాలు, నోట్ పుస్తకాలతో ఆమెకు శుభాకాంక్షలను తెలిపారు. ఈనేపథ్యంలో మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినిలకు నాగినిరెడ్డి చేతుల మీదుగా పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగిని రవిసింగారెడ్డి మాట్లాడుతూ పూలమాలలు, బొకేలు వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని పుస్తకాలు పంపిణీ చేయడం వల్ల పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరు అన్నదానం, నేత్రదానం, విద్యాదానం, పుస్తకాల దానాన్ని కూడా ఇవ్వడానికి అలవరుచుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యం, సంక్షేమం, విద్యకు పెద్దపీట వేసిందని ఆమె తెలిపారు.

## పుణ్యక్షేత్రాలకు అడవి మార్గాన వెళ్లే భక్తులు అటవీ నియమాలు పాటించాలి

**– అటవీశాఖ అధికారి నాసిర్ ఝా**




అటవీశాఖ అధికారి నాసిర్ ఝా

**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మండలంలోని ముఖ్య పుణ్యక్షేత్రమైన ఓంకారం, గుండ్ల బ్రహ్మేశ్వరం వెళ్లే భక్తులు అటవీ నియమాలు పాటించాలే చూడాలని దేవస్థానం కార్యనిర్వాహకులు కమిటీ సభ్యులను కోరినట్లు మండల అటవీశాఖ అధికారి నాసిర్ ఝా తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా పుణ్యక్షేత్రాలకు అటవీమార్గం ద్వారా వెళ్లే భక్తులు నిప్పు కలిగించే వస్తువులు, ప్లాస్టిక్ కవర్లు, మద్యం సీసాలతో వెళ్లకూడదని అడవిలో ధూమపానం చేయడం వల్ల అడవికి నిప్పు అంటుకునే అవకాశం ఉందని దీని వల్ల అటవీసంపద కాలి బూడిద అవుతుందని తెలిపారు. భక్తులు ఎలాంటి అటవీ సంపదకు భంగం కలిగించే చర్యలు చేయరాదన్నారు. అలాగే రాత్రివేళల్లో కాలినడకన వెళ్లే భక్తులు జాగ్రత్తగా ఉండాలని రాత్రి వేళల్లో జంతువులు రహదారి మీదకు వచ్చే అవకాశం ఉన్నందున భక్తులు, వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. జంతువులను వేటాడం కోసం అడవిలో ఉచ్చులు ఏర్పాటు చేస్తున్నారని అలా చేయడం చట్టరీత్యా నేరమని జంతువులను చంపిన వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తామని తెలిపారు. అటవీ చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు పశువులకు నాణ్యమైన గడ్డి వస్తుందని అడవికి నిప్పు పెడుతుంటారని దీని వల్ల కొన్ని రకాల కీటకాలు, పక్షి జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అటవీ నియమాలు పాటించి అడవుల అభివృద్ధికి సహకరించాలని నాసిర్ ఝా తెలిపారు అనంతరం ఓంకారం, గుండ్ల బ్రహ్మేశ్వరం కార్యనిర్వాహకులు, కమిటి సభ్యులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా, భక్తుల వద్ద ఎలాంటి హానికర వస్తువులు ఉండకుండా చర్యలు తీసుకోవాలని కార్యనిర్వాహకులకు, కమిటీ సభ్యులకు సూచించారు.

## పల్లెపల్లెకు బీజేపీ అనే కార్యక్రమానకి శ్రీకారం

**– బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తంరెడ్డి**



**కౌతాళం, ఫిబ్రవరి16, ప్రభాతవార్త ;** పల్లెపల్లెకు బీజేపీ అనే కార్యక్రమానకి శ్రీకారం చుట్టినట్లు మైకోర్టు సీనియర్ అడ్వకేట్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తంరెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం మండలకేంద్రమైన కౌతాళంలోని అక్కమ్మతోటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మార్చి నెల 10వ తేదీ నుంచి మార్చి నెల 25వ తేదీ వరకు పల్లెపల్లెకు బీజేపీ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే కౌతాళం మండలంలోని 33 గ్రామాల్లో పర్యటించి 15 రోజులపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో పల్లెనిద్ర చేపడతామన్నారు. పల్లెపల్లెకు బీజేపీ అనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గ్రామాల్లో పర్యటించిన తర్వాత గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రజలను, కార్యకర్తలను అడిగి తెలుసుకుంటామన్నారు. ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించే దిశగా బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో అరాచకాలు, దౌర్జన్యాలు, గుండాయిజం, రౌడీయిజం పెరిగిపోయిందని, గ్రామాల్లో ఉండే సామాన్య ప్రజల ఇబ్బందులకు గురవుతున్నారని, అందుకోసమే పల్లెపల్లెకు బీజేపీ అనే కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ, మండల అధ్యక్షుడు వెంకన్న, హాల్వి బీజేపీ నాయకులు హనుమంతగౌడ్, బీజేపీ మైనార్టీ నాయకులు మహబూబ్, వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రామచంద్ర, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**– బాధితా కుటుంబాన్ని పరామర్శించిన పురుషోత్తంరెడ్డి** కౌతాళంలో బీజేపీ నాయకులు కనకప్పబాబు కొన్ని రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్‌లో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తంరెడ్డి పరామర్శించారు. బాధితా కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రామచంద్ర, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, మైనార్టీ నాయకులు నబిసా ఉన్నారు.

## రాఘవేంద్ర డిగ్రీ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**ఆలూరు,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** విద్యార్థులకు సక్రమంగా క్లాసులు జరపని శ్రీ రాఘవేంద్ర డిగ్రీ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వడ్డే పెద్దయ్య డిమాండ్ చేశారు. టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆద్వర్యంలో గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రాఘవేంద్ర డిగ్రీ కళాశాల యాజమాన్యం విద్యార్థులతో వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప విద్యార్థులకు సక్రమంగా క్లాసులు జరపడం లేదన్నారు. సమయపాలన లేకుండా విద్యార్థులను విలాసంగా వదిలేయడం జరుగుతుందన్నారు. అలాగే ఈ కళాశాలలోనే వ్యవసాయ ఎరువుల నిల్వకు సంబంధించిన గోడౌన్ ఉందని ఈ గోడౌన్ కూడా విద్యార్థినీలు కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఏర్పాటు చేసిన బాత్ రూం దగ్గరనే ఉండడంతో విద్యార్థినీలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యవసాయ ఎరువుల కొరకు ఆటోలు,లారీలు,ఇతర వ్యక్తులు రావడం జరుగుతుందన్నారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు కనీసం బాత్‌రూంకి వెళ్లి కాలకృత్యాలు తీర్చుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే ఎరువుల వల్ల విద్యార్థులకు హాని జరుగుతుందని దీనీవల్ల కంటిచూపు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. కళాశాలపైనే నెట్‌వర్క్‌కు సంబంధించినొక టవర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని దీనివల్ల రేడియేషన్ సమస్య తలెత్తి బ్రెయిన్,వినికిడి సమస్యలు వస్తాయన్నారు. ఈ కళాశాలలో ఇలాంటి పరిస్థితులు ఉన్నా రాయలసీమ యూనివర్సిటీ అధికారులు మాత్రం శ్రీ రాఘవేంద్ర డిగ్రీ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం చాలా సిగ్గుచేటన్నారు. తక్షణమే శ్రీ రాఘవేంద్ర డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ తాలుక అధ్యక్షుడు తలారి సిద్దప్ప,తాలుక ప్రధాన కార్యదర్శి మనోహర్ యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## గర్బిణీలు అంగన్‌వాడీలను సద్వినియోగం చేసుకోవాలి-సూపర్‌వైజర్ శోభారాణి



**వెల్దుర్తి, ఫిబ్రవరి16, ప్రభాతవార్త :** గర్బిణీలు,బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వెల్దుర్తి మండల సెక్టార్ సూపర్‌వైజర్ శోభారాణి అన్నారు. మండలంలోని ఎస్. బోయినపల్లి గ్రామం 1వ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె రికార్డులు పరిశీలించారు.చిన్నారులతో ఆమె మాట్లాడారు.అనంతరం గర్బిణీలు,బాలింతలతో సూపర్‌వైజర్ సమావేశం అయ్యారు.సూపర్‌వైజర్ మాట్లాడుతూ గర్బిణీలు ఐరన్,క్యాల్షియం ట్యాబ్లెట్లు ఆరోగ్యసిబ్బంది సూచన మేరకు వేసుకోవాలన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం కిట్లను తీసుకొని భుజించాలన్నారు.మధ్యాహ్నం సమయంలో పోషకాహార కూరగాయలతో వండుతున్న ఆహారాన్ని,గుడ్లను అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి తిని వెళ్లాలని సూచించారు.శిశువు జన్మించినప్పటి నుంచి తల్లులు 6 నెలల వరకు తల్లిపాలే త్రాపాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీటీచర్లు జె.లలిత,చంద్రకళ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## చదరంగం విజేతలకు బహుమతుల ప్రదానం



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆల్ కర్నూలు చెస్ అసోసియేషన్ నిర్వహణలో నిర్వహించిన నంద్యాల జిల్లా స్థాయి అండర్-19 బాలబాలికల చదరంగం పోటీలల్లో విజయం సాధించిన విజేతలకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో జరిగిన బహుమతుల ప్రదానోత్సవ వేడుకలకు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డా.జి.రవికృష్ణ, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, లయన్స్‌క్లబ్ కోశాధికారి రత్నకుమార్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. బాలికల విభాగంలో ఆళ్లగడ్డకు చెందిన రిషితాబాయి, భారతి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించగా నంద్యాలకు చెందిన చాహత్, వెలుగోడుకు చెందిన దీక్ష శ్రీలు తృతీయ, నాలుగో స్థానం సాధించారు. బాలుర విభాగంలో నంద్యాలకు చెందిన హర్షవర్ధన్ ఆచారి, ఆళ్లగడ్డకు చెందిన జ్యోతిష్ రెడ్డి, మాన్విత్ నాయక్, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా మహమ్మద్ ఫర్హాన్ నాలుగో స్థానంలో నిలిచాడు. ఈకార్యక్రమంలో రాష్ట్ర చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఆర్బిటర్లు ఇమామ్, సుజాత పాల్గొన్నారు.

## ఏఐఎస్‌ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టు దారుణం



విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి16, ప్రభాతవార్త ;** ప్రభుత్వ విద్యాశాఖ అధికారి అయిన కడప ఆర్‌జేడీ ప్రతాప్‌రెడ్డి అధికార పార్టీకి కొమ్ముకాస్తూ ఆదోనిలోని జ్యోతిర్మయి కాలేజీలో ఆదోని డివిజనల్ స్థాయి హెచ్‌ఎంలు, ఎంఈఓల సమావేశం పెట్టి అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఉంటే ప్రభుత్వం అధికారులు ఎన్నికల ప్రచారం నిర్వహించడం ఏమిటని విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం ఏఐఎస్‌ఎఫ్ నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ నాయకులు మాట్లలడుతూ ఏఐఎస్‌ఎఫ్ నాయకులపై పోలీసులను ఉసి గొలిపి లాఠీచార్జ్ చేయించారన్నారు. ఆదోని వన్‌టౌన్ సీఐ విక్రమసింహ అత్యుత్సాహం ప్రదర్శించి ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్నపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడన్నారు. సోమన్న కంటికి గాయమైనప్పటికీ దుర్మార్గంగా అరెస్టు చేశారన్నారు. ఈ నిరసనలో పాల్గొన్న ఏఐఎస్‌ఎఫ జాతీయ కార్యదర్శి జి.రంగన్న, సీపీఐ పట్టణ కార్యదర్శి, ఏఐఎస్‌ఎఫ జిల్లా అధ్యక్షుడు సోమన్న, జిల్లా సహాయ కార్యదర్శి షాపూర్‌బాషా, విజేంద్ర, ఉపాధ్యక్షుడు శరత్‌కుమార్ థామస్‌తో పాటు మరో 20 మందిని దుర్మార్గంగా అరెస్టు చేసి త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించారన్నారు. తక్షనమే అరెస్టు చేసిన ఏఐఎస్‌ఎఫ్ నాయకులను విడుదల చేసి, విద్యార్థి నాయకులను తీవ్రంగా కొట్టి గాయపరిచిన వన్‌టౌన్ సీఐ విక్రమసింహాను సస్పెండ్ చేయాలన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి పశ్చిమ నియోజకవర్గంలో (కడప, కర్నూలు, అనంతపురం ఉమ్మడి జిల్లాలు) హెచ్‌ఎంలు, ఎంఈఓలతో సమావేశం జరిపి అధికార పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ విద్యాశాఖ అధికారులను బెదిరిస్తున్న అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న ఆర్‌జేడీ ప్రతాపరెడ్డిపై ఎన్నికల కమిషన్ శాకాపరమైన చర్యలు తీసుకుని, సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన తెలియజేసుత్ను విద్యార్థి, యువజన సంఘాల నాయకులు అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు మేధావులు ఖండించాలన్నారు. తక్షణమే వారిని విడుదల చేయాలన్నారు.

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి



**దేవనకొండ,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ టీచర్స్,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి,పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ యు కారుమంచి,వామపక్ష పార్టీల నాయకులు నరసరావులు అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయం కోసం గురువారం ఏఐఎస్‌ఎఫ్, సిఐటియు, ఏఐవైఎఫ్ ఆద్వర్యంలో దేవనకొండలో విద్యాసంస్థల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సమస్యలపై, పరిశ్రమల ఏర్పాటు,నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పాటు బృతి కూడా కల్పించాలని,ప్రభుత్వాలపై దశలవారిగా ఆందోళనలు చేశారని,అటువంటి ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పోరాడే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించి పెద్దల సభకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యూసుఫ్,అశోక్,నెట్టేకల్,భాస్కర్,మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## 'పేదలకు చెందాల్సిన భూములను అడ్డుకోవడం తగదు'

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** పేద ప్రజలు ఎంతో కాలంగా సాగు చేసుకుంటున్న భూములకు ప్రభుత్వం పట్టాదార్ పాసుపుస్తకాలు మంజూరు చేయాలని సంకల్పిస్తే తెదేపా నాయకులు అడ్డు కోవడం ఎంత మాత్రం దగదని పలువురు ప్రజా సంఘాల, కుల సంఘాల నాయకులు విమర్శించారు. భూములకు పట్టాలిచ్చే పక్రియను టిడిపి ఇంచార్జి బీసీ జనార్ధనరెడ్డి కోర్టుకు వెళ్లి అడ్డుకుంటున్నాడన్న సమాచారంతో గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద పలువురు నిసస వ్యక్తం చేశారు. ఎమ్మార్పీస్ నాయకులు నాగేశ్వరరావు మాదిగ, కంబగిరి, ఓబులేషుయాదవ్, సోమయ్య తదితరుల ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు భూ పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకోవడం తగదని నినాదాలు చేశారు. బీసీ జనార్ధనరెడ్డి ఇటువంటి చర్యలు మానకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. దళితులు, బీసీలు, మైనారటీల పట్ల కక్ష పూరితంగా వ్యవహరించడం బీసీకి తగదని విమర్శించారు.

## 18న అంతరాష్ట్ర స్థాయి న్యూ కేటగిరి బండలాగుడు పోటీలు

**నందికొట్కూరు,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** శ్రీగోవిందమాంబ వార్ల కళ్యాణ మహోత్సవం మరియు మహాశివరాత్రి పండుగను పురష్కారించుకొని ఈ నెల 18న అంతరాష్ట్ర స్థాయి న్యూ కేటగిరి బండలాగుడు పోటీలు జీవనజ్యోతి స్కూలు వద్ద నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకలు తెలిపారు. ఇందులో గెలిపొందిన వృషభాలకు భారీ నగదు బహుమతి దాతలు ఇవ్వనున్నట్లుగా వారు తెలిపారు. మొదటి బహుమతి రూ.50వేలు దాత (వేల్పుల ఆనంద్‌కుమార్), రెండవ బహుమతి రూ.40వేలు దాత (అల్వాల రాంమూర్తి, కమతం లక్ష్మీపతి, కమతం హరిప్రసాద్), మూడవ బహుమతి రూ.30వేలు దాతలు (ఉండవెల్లి రామిరెడ్డి, ధర్మారెడ్డి,శ్రీనివాసరెడ్డి), నాలుగవ బహుమతి రూ. 20వేలు(సోమమేఘనాథంగౌడ్), ఐదవ బహుమతి రూ.15వేలు దాత(అంద్రెడ్డి నడిపిలింగారెడ్డి), ఆరవ బహుమతిరూ.10వేలు (ఎన్.యంద్రశేఖర్,మహేష్), ఏడవ బహుమతి రూ.8వేలు (దాత నారపురెడ్డి నాగేశ్వర్‌రెడ్డి),ఎనిమదవ బహుమతి రూ.8 వేలు దాత(సోమనారాయణ),తొమ్మిదవ బహమతి రూ.5వేలు దాత(సోమనారాయణగౌడ్), బండ దాత మన్సిపల్ చైర్మన్ దాసి సధాకర్‌రెడ్డి, ఇస్తున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు.

## శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన బోరబొండ



**తుగ్గలి,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మీటే తాండ గ్రామ పంచాయతీలోని బోరబండ తండా గ్రామానికి సమీపాన ఉన్న కొండ ప్రాంతంలో వెలసిన తిమ్మగురుడు, పక్కీరప్ప స్వాముల ఆలయాలు,ఆలయ నిర్వాహకుల సమక్షంలో శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్నాయి. తిమ్మగురుడు ఆలయములో శివరాత్రి మహోత్సవాన్ని నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ సుదర్శన్‌రెడ్డితో పాటు ఆలయ నిర్వాహకులు ముస్తాబు చేస్తున్నారు. పక్కీరప్ప స్వామి ఆలయాన్ని శివరాత్రి మహోత్సవానికి ఆలయ కమిటీ చైర్మన్ అప్పా వేణు ఆలయ నిర్వాహకుల ఆద్వర్యంలో ముస్తాబవుతున్నాయి. ఈ ఆలయాలు దాదాపు 150సం॥ల క్రితం నిర్మించారు. ప్రతి సోమవారం ఈ ఆలయాలలో స్వాముల వారికి మంగళహారతితో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని మహా శివరాత్రి పర్వదినాన రెండ్రోజుల పాటు జరిగే శివరాత్రి మహోత్సవానికి వేలాది సంఖ్యలో వివిధ ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వాముల వారికి ప్రత్యేక పూజలను నిర్వహించి స్వాముల వారిని దర్శించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ ఆలయాల్లో శివరాత్రి రోజున నిద్ర చేసిన భక్తులకు వారి కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ప్రతి ఏటా శివరాత్రి రోజు నుండి రెండ్రోజుల పాటు తిమ్మగురుడు పక్కీరప్ప తిరునాల మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. 18న స్వాముల వారికి ప్రత్యేక పూజలు,జాగరణ,19న సాయంత్రం 3గంటలకు స్వాముల వారి రథోత్సవం వేరువేరుగా నిర్వహిస్తారు. అలాగే రాత్రి 8గంటల సమయంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర నాటిక ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ తిరునాల మహోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి కృపలకు పాత్రులు కావాలని అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండ ఆలయ నిర్వాహకులు వారి పనులలో నిమగ్నమయ్యారు.

## శివరాత్రి ఉత్సవాలకు సిద్ధమైన ఆలయాలు

**మంత్రాలయం,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** రేపు జరుగబోయే మహా శివరాత్రి పర్వదిన ఉత్సవాలకు మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న దేవాలయాలు సిద్ధమయ్యాయి.ఇప్పటికే ఆలయాలను వివిధ రకాల విద్యుత్ దీపాలు,పూలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.ముఖ్యంగా మంత్రాలయంలో పాతూరులో వెలసిన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ పర్వదినం సందర్భంగా దేవాలయాల్లో వివిధ రకాల పూజలు నిర్వహిస్తున్నట్లు శ్రీశైల ట్రస్ట్ బోర్డ్ మెంబర్ సుజాత శంకర్ తెలిపారు.ఉదయం రుద్రాభిషేకం,సాయంత్రం పంచామృతాభిషేకం,ఉత్సవాలు రాత్రి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అనంతరం శ్రీ దీప్తిచే భక్తి గీతాలు ఆలాపన,మహా రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.అదేవిధంగా ఆదివారంఉదయం జలాభిషేకం,పంచామృతాభిషేకం నిర్వహించి విశేష పుష్పాలతో అలంకరించి మహా మంగళ హారతులు సమర్పిస్తున్నట్లు చెప్పారు. తరలివచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## స్థానికంగా గెలవని టీడీపీ నాయకులు జగన్‌ను విమర్శించడం తగదు

**గూడూరు,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** స్థానికంగా గెలవని టీడీపీ నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడం తగదని గూడూరు నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్లు అస్లాం,లక్ష్మన్నలు అన్నారు. గురువారం గూడూరులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. కోడుమూరు నియోజకవర్గంలో 40 సంవత్సరాల నుంచి నెలకొన్న సమస్యలను వైకాపా ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. వైకాపా ప్రభుత్వ హయంలో అభివృద్ధి జరగలేదని విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధిపై టీడీపీ నాయకులే గ్రామాలకు వెళ్లండని సూచించారు. యువగళం పాదయాత్ర కామిడి యాత్రగా మారిందన్నారు. యాత్రలో లోకేష్ ఏమి మాట్లాడుతున్నారో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. టీడీపీ,జనసేన పార్టీలోని నేతలు ఏ పార్టీ నుంచి పోటీ చేయాలనే విషయంపై ఇంత వరకు స్పష్టత ఇవ్వలేక పోతున్నారన్నారు. ఇలాగే విమర్శలు చేస్తే రానున్న ఎన్నికల్లో మళ్లీ ఆ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కుమార్,ఖలీల్,కిశోర్, మద్దిలేటి,పట్టణ కన్వీనర్ ఆబేలు,వాలెంటీర్ల మండల కోఆర్డినేటర్లు మహేశ్వరరెడ్డి,కానాపురం సర్పంచు మునుస్వామి, కెడిసిసి చైర్మన్ ఎల్లారెడ్డి, కెడిసిసి డైరెక్టర్లు పత్తిరంగడు, సత్యాలు వైకాపా నాయకులు దండు శ్రీను,ములూగేరి రంగడు,వెంకటేశ్వర్లు,పాముల శివ తదితరులు పాల్గొన్నారు.

**DEBTS RECOVERY TRIBUNAL -II**
**1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD**

**O.A.NO.798 OF 2022**

Between:
**PUNJAB NATIONAL BANK,** ....Applicant Bank
AND
**Sri. Sony Digi Press & others** ...Defendants.

**SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED**

1. **M/s. Sony Digi Press, Rep by its sole prop Mrs.Sharakonda Bindu,** # 40/304, KJ Complex, The Mourya Inn, Kurnool, Andhra Pradesh-518003 **(Borrower)**
2. **Sri. Sharakonda Bindu D/o. S. Zakaiah,** H.No.45-24R-33-1, Sri Krishna Colony, Ashok Nagar, Kurnool, Andhra Pradesh-518001 **(PAN No: JBVPS5229C) (Proprietor of Borrowing concern)**
3. **Sri. B. Anil Kumar S/o B. Victor David,** H No. 40/22 B, Bengarpeta, Kurnool, Andhra Pradesh. **Also at : Sri. B. Anil Kumar S/o B. Victor David,** PH maistre, Kurnool Muncipal Corporation, Kurnool, Andhra Pradesh **(Guarantor Concern)**
4. **Sri. S Venkateshwarlu S/o S. Zakaiah,** H No.45-24R-31-1, Sri Krishna Colony, Ashok Nagar, Kurnool, Andhrapradesh-518001. **(PAN No:AEDPV2974D), (Guarantor Concern)**

Take notice that the Applicant has instituted the above application under Section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against the above named Defendants for recovery of a sum of **Rs.27,33,088/-** together with current and future interest, costs and for other reliefs.

The above mentioned Defendants are therefore hereby directed to appear before this Tribunal in person or through an Advocate or duly authorised agent, in support of his defense to show cause on **29.03.2023 at 10.30 AM,** as to why reliefs prayed for should not be granted.

Take Notice that in case of default the application will be heard and determined in your absence.

**Given under my hand and seal of this Tribunal on this the 06th day of February, 2023.**

**ASST. REGISTRAR**
**Debts Recovery Tribunal - 2**
**1st Floor, Triveni Complex,**
**Abids, Hyderabad.**

## ఎరువుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన ఎఓ



ఎరువుల బస్తాలను పరిశీలిస్తున్న ఎఓ శ్రీకృష్ణ

**కోవెలకుంట్ల,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** ఎరువుల దుఖానాలు రైతులు విక్రయిస్తున్న ఎరువుల నాణ్యత ప్రమాణాలను ఎఓ శ్రీకృష్ణ గురువారము మండల కేం ద్రమైన దొర్నిపాడులో పరిశీలించారు. మండల కేంద్రములోని విజయలక్ష్మి యఫ్‌పి దుఖాణాల్లో ఎరువులను స్టాకు ఎంత ధరల ఎలా ఉన్నాయి స్టాకు రిజిస్టరు ఉందా అంటు యజమానికి ప్రశ్నించారు ఎరువుల నమూనాలు సేకరించి ప్రయోగశాలకు పంపించి నట్లు ఎఓ చెప్పారు.అనంతరము రికార్డులను చెక్ చేశారు.

## పెసరవాయిలో అగ్ని ప్రమాదం

**- అగ్నికి ఆహుతైన వ్యవసాయ సామగ్రి**

**- రూ.లక్ష మేర నష్టం**



**గడివేముల, ఫిబ్రవరి16, ప్రభాతవార్త ;** మండలంలోని పెసరవాయి గ్రామానికి చెందిన మూల వెంకటయ్య కుమారుడు మూల ఇసాక్‌కు చెందిన బరగొడ్ల కొట్టం, ఇంటి ముందరి వారపాకలో గురువారంనాడు అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే స్థానికులు అప్రమత్తమై మంటలను అదుపులోకి తెచ్చారు. బాధితుడు మూలిసాక్ మాట్లాడుతూ గురువారం వేకువజామున 3 గంటల సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ ట సర్కూట్ కారణంగా బరగొడ్ల కొట్టంలో మంటలు వ్యాపించగా అందులో నిల్వ ఉంచిన నల్లపైపులు 50, తెల్ల పైపులు 10, వానపట్టలు 2, ఇంకా వ్యవసాయ సామగ్రి ఇంటి ముందు వారపాక, మొత్తం అగ్నికి ఆహుతి అయ్యాయని వాపోయాడు. దాదాపు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు. గ్రామ వైసీపీ నాయకుడు ఎల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ ఎర్రగుడి శేఖర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## రోడ్డుప్రమాదంలో కన్నడవాసి దుర్మరణం

**- రుద్రవరం గ్రామం వద్ద విషాదం**



మృతిచెందిన రమేష్‌గౌడు

**పాములపాడురూరల్,ఫిబ్రవరి16,ప్రభాతవార్త :** శివనామస్మరణతో కాలినడకన శ్రీశైలం వెళుతున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన బళ్లారిపట్టణానికి చెందిన అడ్లిగ రమేష్‌గౌడు రుద్రవరం గ్రామం వద్ద గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డుప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు.స్థానికులు తెలిపిన వివరాల మేరకు కాలినడకన వెళుతున్న శివభక్తులను గుర్తు తెలియని వాహన ఢీకొట్టండతో రమేష్‌గౌడుతో పాటు బళ్లారి పట్టణానికి చెందిన రామాంజినితో పాటు, ఆస్పరి మండలం చిన్నహోతూరుకు చెందిన పంపయ్యకు తీవ్రగాయాలు అయినట్లు తెలిపారు.జరిగిన సంఘటనపై పోలీసుసిబ్బంది కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నాటుసారా తయారు చేస్తే కేసులు నమోదు చేస్తాం



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి16, ప్రభాతవార్త ;** నాటుసారాను తయారు చేస్తే కేసులు నమోదు చేస్తామని సెబ్ సీఐ హరిక్రిష్ణ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆదోని పట్టణంలోని రణమండల కొండ మీద నాటుసారా స్థావరంపై దాడులు నిర్వహించారు. ఇందులో నాటుసారా తయారు చేస్తున్న బోయ రాజన్నను అరెస్టు చేసి 200 లీటర్ల ఊటను ధ్వంసం చేసినట్లు చెప్పారు. అలాగే 2 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. నాటుసారా, అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

## ప్రతి వాహనదారుడు నిబంధనలు పాటించాలి

**కౌతాళం, ఫిబ్రవరి16, ప్రభాతవార్త ;** ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు గురువారం మండలంలోని ఎరిగేరి గ్రామం వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారుల డ్రైవింగ్, ఆర్‌సీ, ఫిట్‌నెస్ తదితర సర్టిఫికెట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే పెండింగ్ చలానాలను ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు. టూవీలర్ వాహనదారులు హెల్మెట్‌ను ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించాలన్నారు. నిబంధనలు పాటించకుంటే జరిమానాలు విధిస్తామన్నారు.

### యాగంటిక్షేత్ర క్షేత్ర పాలకుడు

## వీరభద్రస్వామికి విశేష పూజలు

**- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు క్షేత్రపాలకుడికి విశేష అలంకరణ సేవలు**

**బనగానపల్లె,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వర్లు ఎంతో ప్రసిద్ధిగాంచారు.దశదిశల నుండి ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న క్షేత్రం.క్షేత్రానికి సుదూర ప్రాంతాల నుండి కూడా భక్తులు విశేషంగా పాల్గొనడం మరింత విశేషం.ఇక్కడ క్షేత్ర పరిసరాల్లో సంచరిస్తే,అగస్త్యపుష్కరిణిలో స్నానమచరిస్తే రోగాలు మటుమాయవుతాయని ప్రఖ్యాతి.ఔషధ గుణాలు కలిగిన పుష్కరిణిలోని జలానికి అంతటి ప్రాముఖ్యత ఉంది.అలాగే క్షేత్ర పాలకుడిగా వీరభద్రస్వామి విరాజిల్లుతున్నారు.నిత్యం భక్తులతో విశేష పూజలు అందుకుంటున్నారు.క్షేత్ర పరిధిలో ఎలాంటి ఆటంకాలు,అవరోధాలు సంభవించకపోవడానికి కారణం క్షేత్రపాలకుడు వీరభద్రుడేనని భక్తుల ప్రతీతి.అందుకే భక్తులు ఆయనను సేవించకుండా క్షేత్రాన్ని వదిలిపెట్టే భక్తుడు కనిపించడు.మనసరా వీరభద్రుడిని సేవిస్తే పుణ్యగతులు సంప్రాప్తిస్తాయని,అవరోధాలు అంటవని భక్తుల నమ్మకం.ఈ ఉద్దేశ్యంతోనే వీరభద్రుడికి భక్తులు విశేష పూజలతో,భక్తిశ్రద్ధలతో పూజించడం పరిపాటి.అలాగే క్షేత్రంలో ఎంతో ప్రాముఖ్యతను కూడగట్టుకుని ఉన్న యాగంటి బసవయ్యకు కూడా అంతే ప్రాముఖ్యత రూపుదిద్దుకుంది.బ్రహ్మంగారి కాలజ్ఞానంలో కూడా వీరబ్రహ్మంగారు యాగంటి బసవయ్యను దర్శించి లోగుట్టును వ్యక్తపరిచిన ఘనత వీరబ్రహ్మంగారికే దక్కిందిద.ఆయన తన కాలజ్ఞానంలో యాగంటి



పూజలు అందుకుంటున్న ప్రఖ్యాతగాంచిన వీరభద్రస్వామి, యాగంటి బసవేశ్వరుడు

బసవయ్య అంతకంతకు పెరిగి కలియుగాంతమున రంకె వేస్తాడని గ్రంథంలో లిఖించబడింది.ఈ రచన దేశ,విదేశాల్లో కూడా ప్రాకింది.యాగంటి క్షేత్ర మహాత్యం అంత ఇంతా కాదని కొలిచిన భక్తులెల్లరుకు విదితమే.ఇదిలా ఉండగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 17వ తేది నుండి ప్రారంభమవుతాయి.బ్రహ్మోత్సవాలలో క్షేత్రపాలకుడు వీరభద్రస్వామికి,యాగంటి బసవేశ్వరునికి ప్రత్యేక అలంకరణసేవలు ,పూజా కైంకర్యాలు విశేషంగా ఉంటాయి.అర్చకులు రాఘవేంద్రశర్మ ద్వారా క్షేత్రపాలకుడు వీరభద్రస్వామికి విశేష అలంకరణ,పుష్పాలంకరణ,మహా మంగళహారతులతో,వేదోక్తంగా పూజలు నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

# మహిమాన్వితుడు బ్రహ్మగుండేశ్వరుడు



**- బ్రహ్మగుండంలో ఈనెల 18 నుంచి 21 వతేది వరకు శ్రీ కామేశ్వరిదేవి సహిత బ్రహ్మేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు**



**వెల్దుర్తి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త :** మహిమాన్వితుడు బ్రహ్మగుండేశ్వరుడు అని వేదాలు చెబుతున్నాయి.జిల్లాలోని శైవక్షేత్రాలలో ఒకటైన బ్రహ్మగుండం పుణ్యక్షేత్రం ఎంతో మహిమ గలది.వెల్దుర్తి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలో వెలసిన బ్రహ్మగుండం పుణ్యక్షేత్రంలో కామేశ్వరిదేవి సహిత బ్రహ్మేశ్వరస్వామి,అమ్మవారు కొలువయ్యారు.ఈ క్షేత్రం పురాణం గురించి చెప్పుకుంటే జనమేజయ మహారాజు కాలం నాటి ఈ క్షేత్రంలో సర్పదోషం గల రాజును అతని భార్య తలపై పెట్టుకొని సమస్త శైవక్షేత్రాలకు తీసుకెళ్లినను శాపవిమోచనం కలుగలేదు.కాని ఇక్కడకు తీసుకువచ్చి పవిత్రకోనేరులో స్నానమాచరించి పూజలు చేయడంతో సర్పదోషం పోయి మానవ అవతారం వచ్చినట్లు పురాణాలు చెబుతున్నాయి.ఇక్కడ చెట్టుపై నుంచి కింద పడితే చనిపోతారని,పాము కాటువేస్తే చనిపోరని వేదపండితులు చెప్పారు.ఈ పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ కామేశ్వరిదేవి సహిత బ్రహ్మేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు 18-02-2023 నుంచి 21-02-2023 వతేది వరకు నిర్వహిస్తున్నామని బ్రహ్మగుండం దేవస్థానం కమిటీ ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి,ఇఓ హనుమంతరావు తెలిపారు.ఈ సందర్భంగా ఛైర్మెన్ బొమ్మన పెద్దిరెడ్డి,ఇఓతో కలిసి మాట్లాడుతూ బ్రహ్మగుండానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నిరకాల వసతులు కల్పిస్తున్నామన్నారు.పవిత్రకోనేరులో నీరు పుష్కలంగా ఉండేటట్లు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ ఉత్సవాలకు పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి,రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,మాజీ బ్రహ్మగుండం ఛైర్మెన్ బొమ్మన సుబ్బారెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి,ఎంపిపి బొమ్మన సరళారవిరెడ్డి,గ్రామపెద్దలు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారనా న్నరు.వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేకపార్కింగ్‌కు పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సిఐ యుగంధర్ పర్యవేక్షణలో వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి చర్యలు తీసుకుంటున్నామన్నారు.విద్యుత్ ఏఇ రాఘవేంద్రప్రసాద్‌తో కలిసి బ్రహ్మగుండంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పార్కింగ్ స్థలాన్ని,భక్తుల క్యూలైన్,స్నానపుగదుల ఏర్పాట్లు చేశామన్నారు.సిసి పుటేజిని ఏర్పాటుచేశామన్నారు.భక్తులకు ఇబ్బందులు లేకుండా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఉంటుందన్నారు.ఆరోగ్యపరంగా ఇబ్బందులు లేకుండా ఆరోగ్యశాఖ వారు వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేస్తున్నారన్నారు.ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ ఆధ్వర్యంలో ఎస్సై పర్యవేక్షణలో పోలీస్ ఔట్‌పోస్టు ఏర్పాటుచేశామన్నారు.

**--ఉత్సవాల వివరాలుః** ఫిబ్రవరి 18న శనివారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు ఉదయం నుండి రాత్రి 11-05గంటల వరకు జరుగును.అదేరోజు రాత్రి లింగోద్భవ కాలమున శివపార్వతుల కళ్యాణం జరుగునన్నారు.స్వామివారి కళ్యాణమహోత్సవం అశేషభక్తజనుల నడుమ వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య,దేవాలయ ప్రాకారం చుట్టూ స్వామివారికి శేషవాహనోత్సవం నిర్వహిస్తామన్నారు.19న ఆదివారం పారాయణం,దీక్షాహోమం,20న సోమవారం సాయంత్రం శ్రీబ్రహేశ్వరస్వామి వారు గంగాదేవి గౌరీదేవి అమ్మవార్ల ఉత్సవమూర్తులతో రథోత్సవం ఉంటుందన్నారు.21న మంగళవారం ఉదయం 9గంటల నుండి 11 గంటలలోపు వసంతోత్సవం ఉంటుందన్నారు.అదేరోజు రాత్రి గంటలకు వెల్దుర్తి గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం ఉంటుందన్నారు.దాదాపు ఈ ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని ఆలయకమిటీ ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి తెలిపారు.

**--ఆలయ అభివృద్ధే లక్ష్యం-ఆలయ ఛైర్మెన్,బొమ్మనపెద్దిరెడ్డి**

బ్రహ్మగుండ క్షేత్రంలో ఆలయ అభివృద్ధే తమ లక్ష్యమని ఆలయ కమిటీ ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021వ సంవత్సరంలో శివరాత్రి నాటికి రూ.1లక్ష 68వేల రుపాయలతో ఆలయం లోపల నాగులకట్ట అభివృద్ధి,రూ.4లక్షలతో గ్రానైట్ బండ పరుపు,రైలింగ్ వేయించామన్నారు.రూ.1లక్ష20వేల రుపాయలతో గుడి ముందు గల నంది విగ్రహాల చుట్టూ రూ.80వేలతో రేకుల షెడ్డు,స్టీల్ పైపులతో రక్షణ కవచాలు చేయించామన్నారు.రూ.40వేలతో సిసి కెమెరాలు,రూ.40వేలతో మైక్,స్పీకర్ల ఏర్పాటు,రూ.15వేలతో బండలాగుడు పోటీలకు సంబంధించి బండరాయిని,ఢమరుకాన్ని ఏర్పాటుచేయించామన్నారు.ఇదంతా ఆలయకమిటీ,దాతల సహాకారంతో చేయించామన్నారు.2022లో ఆలయం ఆవరణలో రూ.3లక్షలతో రాతిబండలు,రూ.40వేలతో కోనేటి దారిలో రహాదారి ఏర్పాటు,రూ.1లక్షతో పూజారికి వసతి గది,సత్రాలకు మరమ్మత్తులు,రూ.2లక్షలతో ఆలయం చుట్టూ ఉండే ప్రహారీగోడ నిర్మాణం,గోపురాలకు క్వాలిటీతో ఉన్న రంగులు,పల్లకి నిర్మాణం,ఆలయ ప్రాంగణంలో మొక్కలను పెంచామన్నారు.ఇక ఈ ఏడాది 2023వ సంవత్సరంలో శివరాత్రి ఉత్సవాలకు రూ.2.50లక్షలతో క్యూలైన్,రేకుల షెడ్డు,రూ.40వేలతో ప్రధాన గేటు,రూ.3లక్షల40వేల రుపాయలతో చౌడమ్మ ఆలయ నిర్మాణం,రూ.4లక్షల గ్రామపంచాయతీ నిధులతో మరుగుదొడ్ల నిర్మాణం,రూ.1లక్ష రుపాయలతో కాంపౌండ్ వాల్‌కు సిమెంట్ చేయించడం,రంగులు వేయించడం,రూ.1లక్ష80వేల రుపాయలతో ఆలయ ప్రాంగణంలో గ్రానైట్ ఏర్పాటు,రూ.25వేల రుపాయలతో టికెట్ కౌంటర్,రూ.1లక్ష75వేల రుపాయలతో ప్రహరీకి మరమ్మత్తులురూ.25వేలతో అభిషేకం నీటి అండర్‌గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు,రూ.60వేల రుపాయలతో గర్భగుడిలో పెద్ద ఫ్యాన్లు ఏర్పాటును దాతల సహాకారంతో చేయించామన్నారు.ఆ బ్రహ్మేశ్వరుని ఆశీస్సులతో తమపై నమ్మకంతో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి మరల నన్ను బ్రహ్మగుండం ఛైర్మెన్‌గా అవకాశం ఇవ్వడం పట్ల ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఎమ్మెల్యే నమ్మకాన్ని వమ్ము చేయకుండా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు భక్తులకు అన్ని రకాల మౌలికవసతులు కల్పించేలా చర్యలు తీసుకున్నామన్నారు.గ్రామపెద్దలు,భక్తులు ఈ ఉత్సవాలకు హాజరై ఆ పరమేశ్వరుని,అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.ఆలయ ఇఓ హనుమంతరావు ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహాకారాలు అందించారన్నారు.ఆ బ్రహ్మేశ్వరుని దీవెనలతో పవిత్ర కొనేరులో సైతం జలకళ ఉందన్నారు.దాతల సహాకరంతో బ్రహ్మగుండం క్షేత్రంలో అన్నదానం,అల్పాహారం ఏర్పాటుచేశామన్నారు.ఈ క్షేత్రానికి భక్తులు వచ్చేందుకు ఇబ్బంది పడకుండా వెల్దుర్తి నుంచి ఉచితంగా ఆర్‌టిసి బస్సులు,ఆటోలను ఏర్పాటుచేశామని తెలిపారు.

**--ఫిబ్రవరి21న అంతరాష్ట్రస్థాయి రైతు సంబరాలు**

శివరా త్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ఫిబ్రవరి21న అంతరాష్ట్రస్థాయి రైతు సంబరాలు,ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన(బండలాగుడు పోటీలు)ముఖ్యఅతిథులు పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి,రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తారని ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి అన్నారు.మొదటి బహుమతి రూ.50వేలు(బొమ్మనరవిరెడ్డి,వైకాపా మండల కన్వీనర్),రెండో బహుమతి రూ.40వేలు(కోకిల గోల్డెన్‌వెంచర్,వెల్దుర్తి),మూడో బహుమతి రూ.30వేలు(మనోహార్, రామక్రిష్ణారెడ్డి,(మేఘన జీన్స్,మహేశ్వరహాటల్),నాల వబహుమతి రూ.20వేలు (బొంబాయి బాష,వెంకటేశ్వర్లు),ఐదోబహుమతి రూ.10వేలు(రాఘవేంద్ర ట్రేడర్స్,సీడ్స్) దాతల సహాకారంతో ఇవ్వనున్నామని ఆలయ కమిటీ ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి తెలిపారు.ఈపోటీలకు ఓమేంద్ర సోదరులు రూ.20వేలు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వనున్నారన్నారు.విజేతలకు దాతల చేతుల మీదుగా నగదు బహుమతులు ఇవ్వనున్నామన్నారు.ఈ రైతు సంబరాలకు వచ్చేవారికి ఉచిత అన్నదానం ఏర్పాటుచేశామన్నారు.ఈ పోటీలకు వాఖ్యతగా నరసింహారెడ్డి వ్యవహరిస్తారన్నారు.ఈ పోటీలలో పాల్గొనేవారు 21న ఉదయం 6గంటల లోగా రూ.500 చెల్లించి ప్రవేశ రుసుము తీసుకోవాలన్నారు.9703674555(అనిల్‌రెడ్డి),7981014106 (వడ్డెయల్లయ్య),9912166343(కె.నాగిరెడ్డి)లను సంప్రదించాలని ఆలయ ఛైర్మెన్ అన్నారు.

## వైకాపాను ప్రజలు చిత్తుగా ఓడిస్తారు



ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న ధర్మారం సుబ్బారెడ్డి

**ప్యాపిలి పిభ్రవరి 16(ప్రభాతవార్త ):** ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న వైకాపాను ప్రజలు చిత్తుగా ఓడిస్తారని డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మారం సుబ్బారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దపూదెళ్ల గ్రామంలో గురువారం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్‌గా మార్చివేసిందని ధ్వజమెత్తారు. గత మూడేళ్ళలో పెంచిన ధరల వల్ల దేశంలో కెల్లా అత్యధిక ధరలకు రాష్ట్ర ప్రజలు పెట్రోల్‌ను కోనుగోలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యం వల్ల నేడు ఏటా ప్రతి కుటుంబంపై 25వేల రూపాయల భారం పడుతున్నదని పేర్కొన్నారు. గంజాయి ఎగుమతులలో రాష్ట్రం దేశంలోనే ప్రధమస్ధానంలో ఉండటం దారుణమన్నారు. మౌలిక వసతులు లేక రాష్ట్రానికి ఒక్క రూపాయి పెట్టుబడి కూడ రాని దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. మూడు సంవత్సరాల వైకాపా ప్రభుత్వ పాలనలో ఇసుక ధర నాలుగు వందల శాతం పెరిగి రోజు వారి కూలీలకు ఉపాధి లేకుండ చేసిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైకాపా ప్రభు త్వాన్ని సాగనంపడానికి ప్రజలు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో టిడిపిని గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రకటించారు. డోన్ ఎమ్మెల్యే బుగ్గన రాజారెడ్డి ఆర్థికశాఖ మంత్రి కాదని అప్పుల మంత్రిని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికలలో డోన్ నియోజకవర్గంలో విజయం సాధించి టిడిపి జెండాను ఎగురవేస్తామని దర్మారం ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలను అణిచివేయడం కోసమే జీవోలను జారీ చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌ను ఇంటికి ప్రజలే సాగనంపుతారని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో టిడిపి విజయానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా క్రమశిక్షణ కలిగిన సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో నెలకోన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంపిపి ఆర్‌ఇ.రాఘవేంద్ర, గండికోట రామ సుబ్బయ్య, ఎర్రగుంట్ల వెంకటేశ్వరరెడ్డి, పెద్దపూజర్ల ప్రసాద్‌రెడ్డి, కాంతారెడ్డి, హోసురు రంగారెడ్డి, మెట్టుపల్లె సుదర్శన్, గండికోట పెద్ద రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట పూజల్లో ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బింగిదొడ్డి గ్రామపంచాయతీ మజారా గ్రామమైన కాశాపురంలో ఆంజనేయస్వామి ధ్వజస్తంభం,బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం 14వతేది నుంచి 16వ తేది వరకు గ్రామపెద్దలు,భక్తబృందం,ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి ధ్వజస్తంభం,బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి కాశాపురం గ్రామానికి చేరుకున్నారు.బింగిదొడ్డి గ్రామసర్పంచ్ కె.వెంకటేశ్వరమ్మ, గ్రామనాయకులు జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యేకు పూలమాల వేసి సాదరంగా ఆహ్వానించారు.ఎమ్మెల్యే శ్రీదేవి గ్రామసర్పంచ్ దంపతులు, వెల్దుర్తి మండల సచివాలయం కన్వీనర్,మాజీ జడ్పీటిసి దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డి,సూదేపల్లి గ్రామనాయకులు శరాభారెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ గ్రామగ్రామాన అన్ని వర్గాల ప్రజల ప్రార్థన మందిరాలు గ్రామపెద్దలతో కలిసి అభివృద్ధి చేసుకోవాల న్నారు. ఆధ్యాత్మిక చింతన,పాపభీతి కల్గి ఉంటే మానవునిలో మార్పు సంభవిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,భక్తబృందం,ప్రజలు పాల్గొన్నారు.

## పని పిల్లలా..బడి పిల్లలా..?

**:- గురుకుల పాఠశాల విద్యార్థులతో ఫుడ్ సర్వీస్ చేయిస్తున్న సిబ్బంది**



విద్యార్థులు పనులు చేస్తున్న దృశ్యం

**పత్తికొండ,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ,గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి విద్యను అందిస్తుంటే కాంట్రాక్టర్లు, సిబ్బంది బడి పిల్లలను..పని పిల్లలుగా చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే పట్టణ సమీపంలో పుచ్చకాయల మాడ రోడ్డులో ఉన్న గురుకుల పాఠశాలకు తల్లిదండ్రులు సుదూర ప్రాంతాల నుండి విద్యార్థులను చదువుకోవడానికి పంపితే పాఠశాల సిబ్బంది,కాంట్రాక్టర్లు తమ పిల్లలను పనిపిల్లలుగా మారుస్తున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. అక్కడ సిబ్బందిని అడిగితే మధ్యాహ్న భోజనం సమయంలో ఒక్కోరోజు ఒక క్లాస్ విద్యార్థులు భోజన సమయంలో వడ్డించాలని అది కూడా ఒక ట్రైనింగ్ అని సిబ్బంది చెప్పడం విడ్డూరంగా ఉంది. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా అన్ని సౌకర్యాల కోసం టెండర్లకు కూడా నోటిఫికేషన్ విడుదల చేస్తున్నారు. క్యాటరింగ్‌కు,పారిశుద్ధ్య పనులకు,గ్యాస్‌కు,కూరగాయలు, ఎగ్స్‌కు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసి టెండర్లకు పిలవడం జరుగుతుంది. కాంట్రాక్టర్లతో పాఠశాల సిబ్బంది లోపాయికార ఒప్పందం కుదుర్చుకుని పాఠశాల విద్యార్థులతో పనులు చేయిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్లు మాత్రం పనుల కోసం ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేశామని చెప్పుకుంటూ బిల్లులు మాత్రం నెలనెలా తీసుకుని ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారని పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గురుకుల పాఠశాల కాంట్రాక్టర్లు,సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నిధులు లేవ్..ప్రజాసమస్యలు ఏలా పరిష్కరించాలి



సమస్యలపై అధికారులను నిలదీస్తున్న సర్పంచ్

**పాములపాడుటౌన్,ఫిబ్రవరి16,ప్రభాతవార్త :** గ్రామాల్లో మౌళికవసతులు కల్పించి ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంపై మండల పరిధిలోని సర్పచులు గగ్గోలు పెట్టారు.గరువారం మండలాధ్యక్షురాలు తొగూరు సరోజిని వర్ధినియ అధ్యక్షతన పాములపాడులోని ఎంపిడివో కార్యాలయంలో మండలసర్వసభ్యసమావేశం జరిగింది. మిట్టకందాల సర్పంచ్ చింతనారాయణతో పాటు మండల పరిధిలోని సర్పంచులు మాట్లాడుతూ గ్రామసమస్యలైన మంచినీరు,డ్రైనేజ్, రోడ్లు, విద్యుత్ తదితర మౌలికసమస్యలు తీర్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదన్నారు.ప్రజాసమస్యలు పరిష్కరించని మండల సర్వసభ్యసమావేశాల నిర్వహణ ఎందకని మండల సరవసభ్యసమావేశం నుంచి సర్పంచులు బయటకు వెళ్లిపోయ్యారు.ఎంపిడివో సమిత్రమ్మ మాట్లాడుతూ నిధుల కోరత అనేది రాష్ట్రమంతటా ఉందని తెలిపారు. అనంతరం ఆయా శాఖాల అధికారులు తమప్రగతి నివేదికలు చదివి సమా వేశాన్ని తూతూ మంత్రంగా ముగించారు.సమావేశంలో జెడ్పిటిసి సభ్యులు జ్యోతిరామలింగేశ్వరరెడ్డి,వైస్ ఎంపిపి బండ్లమూరి వెంకటేశ్వర్లు,కో-ఆప్టెడ్ మెంబరు ముర్తుజావలి,ఏఇ శివరామప్రసాద్,ఎంఇవో బాలాజినాయక్ పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్తః** టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మండలాధ్యక్షుడు నరసింహారెడ్డి, మద్దిగారి బలరాముడు, మదన్ భూపాల్, తెలుగుయువత అధ్యక్షులు మల్లేశ్వరరెడ్డిలు పేర్కొన్నారు. గురువారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని కడమల కాల్వ గ్రామంలో నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన 3సంవత్సరాల్లో రాష్ట్రంలో పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజీల్ ధరలు, విద్యుత్తు చార్జీలపై ఇంటింటి తిరిగి అవగాహన కల్పించామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని గడిచిన మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో అభివృద్ధి జరగడం లేదని కేవలం కక్ష సాధింపు చర్యలకే అధికార పార్టీ నాయకులు దిగుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర భవిష్యత్తు, మన బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు చంద్రబాబు నాయకత్వం ఈరాష్ట్రానికి, యువతకు ఎంతో అవసరం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో మల్లికార్జున, పుష్పరాజ్, మేకల నారాయణ, శ్రీను, అశోక్, మురళి, చిన్న వలి, పెద్దవలి, మాబాషా, చాకలి అక్బర్‌వలి, జాకీర్ ఖాన్, టీడీపీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

